ఆస్తి :- తూర్పు గోదావరి జిల్లా, తుని SRO యొక్క పరిధిలో మరియు తుని మండలం, S. అన్నవరం గ్రామం మరియు గ్రామ పంచాయత్, "ద్వారకానగర్ సెక్టార్-3"లో వున్న ASST. నం. 1978, ఇం.నం.8-17/3, ప్లాట్ 4, 5, 6 & 7 నం.లు కలిగిన, సర్వే నం. 235/2లో 2 అంతస్తులతో కలిగిన 1740.0 చ.గజాల విస్తీర్ణంలో నిర్మింపబడిన RCC పై కప్పు భవనం దానిలో 4 ఐటమ్‌లుతో కలిగివున్న 3480.0 చ.గజాలు లేదా 2909.698 చ.మీటర్‌లు యొక్క విస్తీర్ణం మొత్తం అదంతా సరిహద్దులు ఈ విధంగా సరిహద్దులు : ఐటమ్ నం.1:- ప్లాట్ నం.4-870.0 చ.గజాల యొక్క విస్తీర్ణం. తూర్పుచే : ప్లాట్ నం.5.145.0" అడుగులు. దక్షిణంచే: ఆకుల వీరబ్బాయి యొక్క ఆస్తుల భాగం, ప్లాట్ S5.0" అడుగులు. పడమరచే: 30.0" అడుగులు లే-అవుట్ రోడ్ 145.0" అడుగులు. ఉత్తరంచే: 30.0" అడుగులు లే-అవుట్ రోడ్ 54-0'- అడుగులు. విస్తీర్ణం(లు) 870.0 చ.గజాలు. ఐటమ్ నం.2: ప్లాట్ నం.5-870.0 చ.గజాల యొక్క విస్తీర్ణం. తూర్పు చే: ప్లాట్ నం.6 145.0" అడుగులు దక్షిణం చే: ప్లాట్ నం. 7A 54.0" అడుగులు. పడమరచే: ప్లాట్ నం.4. 145.0" అడుగులు. ఉత్తరంచే: 30.0" అడుగులు వెడల్పు లే అవుట్ రోడ్ 54.0" అడుగులు. విస్తీర్ణం(లు) 870.0 చ.గజాలు ఐటమ్ నం.3: ప్లాట్ నం.6-870.0 చ.గజాల యొక్క విస్తీర్ణం. తూర్పుచే ప్లాట్ నం.7. 145.0" అడుగులు. దక్షిణంచే ప్లాట్ నం. 7A. 54.0" అడుగులు. పడమరచే: ప్లాట్ నం.5. 145.0" అడుగులు. ఉత్తరంచే: 30.0" వెడల్పు లే-అవుట్ రోడ్ 54-0" అడుగులు. విస్తీర్ణం(లు) 870.0 చ.గజాలు. ఐటమ్ నం.4:- ప్లాట్ నం.7-870.0 చ.గజాల యొక్క విస్తీర్ణం. తూర్పుచే: 40.0" అడుగులు వెడల్పు లే-అవుట్ రోడ్ 145.0" అడుగులు. దక్షిణం చే: ప్లాట్ నం. 7A. 54.0" అడుగులు. పడమరచే: ప్లాట్ నం.6. 145.0" అడుగులు. ఉత్తరంచే: 30.0" అడుగులు వెడల్పు లే- అవుట్ రోడ్ 54.0" అడుగులు విస్తీర్ణం(లు) 870.0 చ.గజాలు.

సదరు రుణగ్రహీతలు ముందు పేర్కొన్న విధంగా ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు చెల్లింపులు చేయడంలో విఫలమైతే, సదరు చట్టం యొక్క 13(2)/13(4)సెక్షన్ క్రింద పై సెక్యూర్డ్ ఆస్తులపై IFSL ప్రొసీడ్ కావచ్చు మరియు వర్తించే నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న పార్టీలు పరిణామాలు మరియు ధర మొత్తంగా రిస్కుకు బాధ్యత వహించవలసి ఉంటుంది.

సం/- అధీకృత అధికారి
ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తరఫున
(పూర్వం KKR ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా తెలిసినది)

ప్రదేశం : తుని, తూర్పు గోదావరి
తేదీ: 13.06.2024

## సిఎం హోదాలో దర్శనానికి తిరుమలలో చంద్రబాబు



**తిరుమల,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్య మంత్రిగా నాల్గవసారి ప్రమాణస్వీకారం చేసిన నారాచంద్రబాబునాయుడు తనయ ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం బుధవారం రాత్రి గంటలకు తిరుమలకు చేరు కున్నారు. తిరుమలలోని గాయత్రినిలయం అతిధిగృహం వద్ద టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ వీరబ్ర హ్మాం, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ పుష్పగుచ్ఛా లందించి స్వాగతం పలికారు. చంద్రబాబువెంట సతీమణి నారా భువనేశ్వరి, కుటుంబసభ్యులు ఉన్నారు. నేటి ఉదయం వెంకన్నను దర్శనం చేసు కుంటారు. తిరుమలలో సిఎం చంద్రబాబు వెంట జిల్లాకలెక్టర్ ప్రవీణ కుమార్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, అధికారులు ఉన్నారు.

## సిఎం చంద్రబాబు

### ప్రమాణ స్వీకారోత్సవ విశేషాలు



● చంద్రబాబునాయుడు అనే నేను అనగానే సభాప్రాంగణం మొత్తం ఈలలు చప్పట్లతో కోలాహలంగా మారింది. ● చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తున్నంత సేపు సభా ప్రాంగణాన్ని కార్యకర్తలు నాయకులు చప్పట్లతో మొతెక్కించారు. ● పవన్‌కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేసేందుకు ముందుకు రాగా సభా ప్రాంగణం చప్పట్లతో హోరెత్తించారు. ● పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యాన్ని ఆయన సతీమణి సెల్‌ఫోన్‌లు విడియో తీసారు. ● ప్రమాణస్వీకారం అనంతరం పవన్ తన సోదరుడు చిరంజీవికి పాదాభివందనం చేసారు. ● నారా లోకేష్ ప్రమాణస్వీకారం చేస్తుండగా ఆయన సతీమణి బ్రాహ్మణి కుమారుడు దేవాన్ష్‌ని ప్రమాణసీ ్వకారం చూడు అంటూ దేవాన్ష్ తలను వేదికవైపు తిప్పారు. ● ప్రమాణసీ ్వకారోత్స వానికి రజనీకాంత్, చిరంజీవిలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.
● వేదికపైకి వచ్చిన తమిళసైకి అమిత్‌షాలు ఏదో విషయంపై చర్చించుకోవటం సభికుల్లో ఆసక్తి కనపరచింది. ఈసందర్భంగా అమిత్‌షా ఏవో సూచనలిస్తూ కనిపించారు. ● సాంస్కృతికశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమాలు అలరించాయి. ● కార్యక్రమం ముగిసిన అనంతరం చిరంజీవి, పవన్‌లతో కలిసి మోడీ చేతులు పైకెత్తి అభివాదం చేసారు. ● పవన్‌కళ్యాణ్, చంద్రబాబులకు సంఘీభావం తెలిపిన మోడీ ఈకాంబినేషన్ కలకాలం ఇలాగే ఉండాలని ఆశీర్వదించారు.
● ఒకేవేదికపై నందమూరి, కొణిదేల, దగ్గుబాటి కుటుంబసభ్యుల కలయిక సభీకుల్లో ఉత్సా హాన్ని నింపింది. ● నందమూరి బాలకృష్ణ వేదిక అసీనులైన ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. ● చిరంజీవి వద్దకు వెళ్ళిన బాలకృష్ణ కరచాలనం చేయటంతో సభాప్రాంగణంలో కోలాహలంగా మారింది. ● రజనీకాంత్‌కు బాలకృష్ణ కరచాలనం చేసి పలకరించారు.
● ప్రమాణస్వీకారోత్స కార్యక్రమంలో వేదికపై నుండి ఒక్కరు కూడా ప్రసగించకపోవటం గమనార్హం. ● ప్రసంగాలు లేకుండా కేవలం ప్రమాణసీ ్వకారానికే కార్యక్రమం పరిమితమయ్యింది.

## తిరుమల సమాచారం

### వెంకన్న సేవలో విశ్వవల్లభ తీర్థస్వామి



**తిరుమల,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఉడిపి మఠంపీఠాధిపతి విశ్వవల్లభ తీర్థస్వామిశిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తోలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలమ అధికారులు,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### వెంకన్న సేవలో జస్టిస్ గోపాల్‌రెడ్డి

**తిరుమల,జూన్ 12ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని బుధవారం ఉదయం సీనియర్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాల్‌రెడ్డి కుటుంబంతో కలసి దర్వించుకున్నారు. బుధ వారం ఉదయం వీరు తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగ నాయకుల మండపంలో వేదపండి తులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ



అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

#### - శ్రీవారి సేవలో తెలంగాణ ఎమ్మెల్యే మురళినాయక్

**తిరుమల,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారికి వేడుకున్నట్లు తెలంగాణా ఎమ్మెల్యే మురళీనాయక్ తెలిపారు. బుధవారం ఉదయం ఆయన తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ



అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### శ్రీవారి సేవలో సినీనటులు

**తిరుమల,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంక టేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఇద్దరు సినీనటులు తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సినీనటి ఐశ్వర్యరాజేశ్, శ్రీలక్ష్మి ఇద్దరూ ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం వేళ తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## చంద్రబాబు మంత్రి వర్గంలో సత్యసాయి జిల్లాకు అగ్రతాంబూలం

### - రెండు మంత్రి పదవులు కేటాయింపు
### - అనంతపురం నుంచి పయ్యావుల కేశవ్‌కు అవకాశం



**అనంతపురం, జూన్ 12 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం కూటమి 14 అసెంబ్లీ స్థానాలకుగాను 14 అసెంబ్లీ స్థానాలు ఈ ఎన్నికల్లో విజయకేతనం టిడిపి కూటమి అభ్యర్థులు ఎగురవేయడంతో మంత్రి వర్గంలో అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్యాబినెట్‌లో శ్రీ సత్యసాయి జిల్లా నుంచి ఇద్దరికి, అనంతపురం జిల్లా నుంచి ఒక్కరికీ అవకాశం ఇవ్వడం విశేషం. దేశ ప్రధాని నరేంద్రమోదీ, దేశ హోంశాఖ మంత్రి అమిత్‌షా, మాజీ దేశ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు లాంటి అతిరథ మహారాజుల సమక్షంలో రాష్ట్ర గవర్నర్ చేతులు మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, ఇతర మంత్రులు కూడా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. కన్నుల పండువగా జరిగిన ప్రమాణస్వీకారోత్స వ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉరవకొండ ఎమ్మెల్యేగా గెలుపొందిన పయ్యావుల కేశవ్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించారు. శ్రీ సత్యసాయి జిలాలో ధర్మవరం ఎమ్మెల్యేగా బిజెపి తరుపున గెలుపొందిన సత్యకుమార్‌కు, పెనుకొండ నుంచి టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందిన సవితమ్మకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు క ల్పించారు. సత్యసాయి జిల్లాలో మాజీ మంత్రి పరిటాల, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పని చేసిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు లాంటి ముఖ్యులు ఉన్న నేపథ్యంలో పెనుకొండ ఎమ్మెల్యే సవితకు మంత్రి వర్గంలో చోటు కల్పించడం విశేషంగా చెప్పవచ్చు. కురుబ సామాజికవర్గానికి చెందిన సవితమ్మ, యాదవ సామాజిక వర్గానికి చెందిన సత్యకుమార్‌లకు మంత్రి వర్గంలో చోటు కల్పించడం ద్వారా శ్రీ సత్యసాయి జిల్లాలో బిసిలకు ప్రాధాన్యత ఇచ్చినట్లైంది. పెనుకొండ ఎమ్మెల్యే సవితమ్మ వైసీపీ హయాంలో తనదైన శైలిలో ఒకవైపు ఆందోళనలు చేస్తూ మరోవైపు సేవా కార్యక్రమాలు కూడా కొనసాగించింది. మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి కుమార్తె సవితమ్మ గత పదేళ్ల కాలంలో తనదైన శైలిలో ఆందోళనలు చేసినప్పుడు వైసీపీ ప్రభుత్వం కేసులు పెట్టి ఇబ్బందులకు కూడా గురి చేసింది. అయినప్పటికి తన పోరాటాలను ఆపలేదు. 2024 ఎన్నికల్లో పెనుకొండ టికెట్ కోసం టిడిపి సీనియర్ నాయకులు బి.కె.పార్థసారధి సవితమ్మ పోటీ పడగా సవితమ్మకు అసెంబ్లీ టికెట్ ఇచ్చి, బికె.పార్థసారధికి హిందూపురం ఎంపిటి టికెట్ ఇచ్చారు. ఎన్నికల్లో గెలిచి ఒక్కసారైనా మంత్రి కావాలని బికె.పార్థసారధి ఆశిస్తూ ఉండేవారు. అయితే పెనుకొండ అసెంబ్లీ టికెట్ సవితమ్మకు రావడం, ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవడం, మంత్రి వర్గంలో తొలిసారి చోటు దక్కడంతో పెనుకొండ ప్రాంత టిడిపి వర్గీయుల్లో ఆనందోత్సా హాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో బిజెపి తరుపున పలువురు ఎమ్మెల్యేలు ఎన్నికల్లో విజయం సాధించినప్పటికీ ధర్మవరం స్థానం నుంచి బిజెపి తరుపున గెలుపొందిన బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌కు మంత్రి పదవి ఇవ్వడం విశేషం. రాష్ట్ర మంత్రి వర్గంలో బిజెపి తరుపున సృజనాచౌదరికి, సత్యకుమార్‌కు అవకాశం వస్తుందని ప్రచారం జరిగినప్పటికీ సత్యకుమార్‌వైపే బిజెపి అధిష్టాన వర్గం మొగ్గడం గమనించ దగ్గ విషయం. మంగళవారం రాత్రి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విజయవాడకు చేరుకునే వరకు ఎవరి పేరు ప్రతిపాదిస్తారన్నది టెన్షన్ నెలకొంది. బిజెపి అధిష్టాన వర్గం సత్యకుమార్ పేరును కేంద్ర మంత్రి అమిత్‌షా తెలియజేయడంతో మంత్రి వర్గంకూర్పులో సత్యకుమార్‌పేరు వచ్చేసింది. ఈ నేపథ్యంలో మంత్రిగా సత్యకుమార్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. కడప జిల్లా పొద్దుటూరు ప్రాంత నివాసి అయిన సత్యకుమార్ బిజెపిలో అంచెలంచెలుగా ఎదిగి బిజెపి జాతీయ కార్యదర్శిగా పని చేస్తూ వచ్చారు. అనేక భాషలపై పట్టు కూడా ఉండటంతో వివిధ రాష్ట్రాలకు బిజెపి తరుపున ఇన్‌చార్జ్‌గా కూడా పని చేశారు. మాజీ దేశ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వివిధ హోదాల్లో ఉన్నప్పుడు ఆయనకు వ్యక్తిగత సహాయకునిగా ఎన్నో ఏళ్ల పని చేసి గుర్తింపు తెచ్చుకున్నారు.



## ఆనం, కొలనులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎం

**విజయవాడ,జూన్12, ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ ప్రభుత్వంలో దాదాపు నాలుగేళ్ళకుపైగా మంత్రి పదవి కోసం ఎదురు చూసి, భంగపాటు గురైన నెల్లూరు జిల్లాకు చెందిన శాసనసభ్యుడు ఆనం రామనారాయణరెడ్డికి, అదే దిశలో మంత్రి పదవి లభిస్తుందని ఆశపడి విసిగి పోయిన కొలను పార్ధసారధిలకు ఎట్టకేలకు మంత్రి పదవులు దక్కాయి. వీరిద్దరిలో ఆనంను వైకాంగ్రెస్ పార్టీనుంచి బయటకు బలవంతంగా పంపి,శాసనసభ్యత్వానికి అనర్హుడిని చేసింది. ఎన్నికలకు ముందు పెనమలూరు నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ధసారధి సీటు మార్పు చేస్తానంటే వైకాంగ్రెస్‌కు రాజీనామా ఇచ్చారు.టీడీపీలో చేరారు.ఆనం, కొలను ఇద్దరు కుడా తమకు అసెంబ్లీ టిక్కెట్టుతో పాటు మంత్రి పదవి ఇవ్వాలని చంద్రబాబును కోరారు.

ఆయన మాట ఇవ్వడంతో టీడీపీ చేరారు.చంద్రబాబు మాట నిలుపుకోవడంతో మంత్రులయ్యారు.వీరిద్దరికి తప్పించి వైకాంగ్రెస్ నుంచి తెలుగుదేశంలో వచ్చిన పలువురు శాసనసభ్యులు టీడీపీలో చేరి గెలిచినా వారెవ్వరికి మంత్రి పదవులు దక్కలేదు.

## ప్రధాని నరేంద్రమోడీకి స్వాగతం పలికిన టిడిపి సెంట్రల్ సెక్రటరీ జనార్ధనరావు



ప్రధాని నరేంద్రమోడీకి స్వాగతం పలుకుతున్న చంద్రబాబుతోపాటు టిడిపి సెంట్రల్ కార్యనిర్వాహక కార్యదర్శి టిడి జనార్ధనరావు.

**జగ్గయ్యపేట, జూన్ 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి విచ్చేసిన ముఖ్యఅతిథి భారత ప్రధాని నరేంద్రమోడీకి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయు డుతో పాటు టిడిపి సెంట్రల్ కార్యనిర్వాహక కార్యదర్శి టిడి జనార్ధనరావు స్వాగతం పలికారు. విజయవాడకు సమీపంలోని కీసరపల్లిలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబుతో పాటు మంత్రుల పదవీ ప్రమాణస్వీకారోత్స వానికి విచేసిన నరేంద్రమోడీకి స్వాగతం పలికిన బృందంలో చంద్రబాబుతోపాటు జనార్ధనరావు పాల్గొన్నారు. ప్రధానికి ముకుళిత హస్తాలతో జనార్ధనరావు నమస్కరించగా ప్రధాని కూడా అదేరీతిలో నమస్కరించి సంస్కారాన్ని ప్రతిబింబించారు.

కాగా నూతన ప్రభుత్వ పాలకుల ప్రమాణ స్వీకారోత్స వంలో జనార్ధనరావు సముచితపాత్ర నిర్వర్తించారు.

## 16 దేవాలయాలకు కుంభాభిషేకాలు: 8 దేవాలయాల పునర్నిర్మాణం : ధర్మకర్తల మండలి చైర్మన్



మీడియాతో మాట్లాడుతున్న ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,జూన్ 12 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న శ్రీకాళహస్తీశ్వరుని పుణ్యక్షేత్రంలో సేవలందించే భాగ్యం తమకు 29 నెలల పాటు కల్గటం తమ పూర్వజన్మ సుకృతమని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. బుధవారం గత ప్రభుత్వం రెండవ సారి నామినేట్ చేసిన ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,వారి సహచర సభ్యులు,ప్రత్యేకాహ్వానితులు ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్‌వి నాగేశ్వరరావుకు రాజీ నామా పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన ఇఒకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మెన్‌తో పాటు సభ్యులు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, స్థానిక మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తమకు మహోన్నత అవకాశం కల్పించారని వివరించారు. 29 నెలల పాలనలో పురాతన కాలం నాటి ఆలయాలకు కొత్త రూపురేఖలు దిద్దామన్నారు. ధార్మికత ఉట్టిపడేటట్లు పరిపాలిం చామన్నారు. శ్రీకాళహసీ శ్వరాలయానికి సంబంధించిన 16 దేవాల యాలను జీర్ణోద్ధారణ గావించి కుంభాభిషేకాలు జరిపించామన్నారు. ఇంకా 8దేవాలయాల పనులు జరుగుతున్నా యన్నారు. అంతేకాక తమకు అవకాశం కల్పించి నందుకు పట్టణ ప్రాధాన్యతను తెలియ జేయటానికి పొలిమేరల్లో భక్త కన్నప్ప సర్కిల్, నంది సర్కిల్, శివ సర్కిల్స్‌ను ఏర్పాటు చేసామన్నారు. కైలాసగిరి పర్వత పంక్తుల్లో బిల్వ వనంగా మార్చామన్నారు. కాగా గిరి ప్రదక్షిణ సందర్భంగా 9 విడిది మండపాలను ఏర్పాటు చేసామన్నారు. హరహరతీర్థంలో స్వామి అమ్మవార్లకు నూతనంగా ఆలయాలను నిర్మించామన్నారు.

ఏడుగంగమ్మల జాతరను రాష్ట్ర పండగగా ప్రకటించటం,సమీపంలోని గ్రామ దేవతలకు ఆలయం నుంచి సారె అందించే సరికొత్త సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టి కొత్త దనాన్ని తెచ్చామన్నారు. కాగా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామమందిరాలకు శ్రీరామనవమి సందర్భంగా పట్టు వస్త్రాలను ఆనవాయితిగా అందించే ఏర్పాటు చేసామన్నారు.

## రాష్ట్ర నెడ్‌కాప్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి రవికుమార్ రాజీనామా



వేల్పుల రవికుమార్

**జగ్గయ్యపేట, జూన్ 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నెడ్‌కాప్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి బుధవారం వేలు ్పల రవికుమార్ రాజీనామా చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియో జకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్ఆర్‌సిపి నాయకుడైన రవికుమార్ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటంతో తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. నాటి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తనకు నెడ్‌కాప్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని అప్పగించారని, ఈబాధ్యతలను నిర్వర్తించేందుకు అప్పటి ఎంఎల్‌ఏ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కృషిచేశారని పేర్కొంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా నూతన ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్ధానాలను అమలుచేసేందుకు కృషి చెయ్యాలని, రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు కృషిచెయ్యాలని ఆయన ఆకాంక్షించారు.

## వైభవంగా శ్రీ సుబ్రమ్మాణ్యేశ్వరుని కళ్యాణోత్సవం

### - దుర్గమ్మ సేవలో ప్రముఖులు



కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దుర్గమ్మచిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 11, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రమ్మాణ్యేశ్వర స్వామివార్ల కళ్యాణోత్స వాన్ని బుధవారం పండితులు వైభవంగా నిర్వహించారు. జేష్ఠమాసం శుద్ధ షష్టి సందర్భంగా నిర్వహించిన ఈ కళ్యాణోత్స వంలో భాగంగా ముందుగా ప్రత్యేకంగా ముస్తాబు చేసిన వేదికపైకి నూతన వధూవరులుగా అలంకరించిన శ్రీ స్వామి అమ్మవార్లను వేంచేపు చేసి కళ్యాణాన్ని నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ మాంగళ్యధారణ పూర్తిచేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దుర్గమ్మను బుధవారం కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ లు దర్శించుకున్నారు. వారికి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## ఎపి రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ఓ సంచలనం!

### - కూటమి విజయంలో చెరగని ముద్ర - మంత్రివర్గంలో సుస్థిర స్థానం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 12, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో పవర్‌స్టార్ ఇమేజ్‌తో కొణిదెల పవన్ కళ్యాణ్ ఓ సంచలనంగా మారారు. తనదైన ఇమేజ్‌తో చెరగని ముద్ర వేశారు. సమకాలిన రాజకీయాల్లో తన అమోఘ ప్రసంగాలతో సవాల్ విసిరారు. బిజెపి-టిడిపి- జనసేన కూటమి సంచలన విజయానికి కళ్యాణ్ వెన్నుముకగా నిలిచారు. కూటమి తరుపున జనసేన పార్టీ పిఠాపురం ఎమ్మెల్యేగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. కొణిదెల పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రస్థానం ఈ విధంగా ఉంది. మెగా ఫ్యామిలీ నుంచి సినీ నటుడిగా 1996లో 'అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి' సినిమాతో తెరంగేట్రం చేసిన కొణిదెల పవన్ కళ్యాణ్ పవర్ స్టార్ ఇమేజ్‌తో పెద్ద ఎత్తున అభిమానులను సొంతం చేసుకున్నారు. తొలిప్రేమ, తమ్ముడు, బ ద్రి, ఖుషి సినిమాతో కళ్యాణ్ స్టార్ ఇమేజ్ అమాంతం పెరిగింది. తండ్రి కొణిదెల వెంకట్రావు తల్లి కె.అంజనాదేవిల కుమారుడు పవన్ కళ్యాణ్. 02-09-1968లో జన్మించారు. 10వ తరగతి వరకు చదివారు. భార్య అన్నా లెజీనవా, పిల్లలు అకిరా నందన్ , పోలేనా అంజానా, పవనోవ, మార్క్ శంకర్ పవనోవిచ్ ఉన్నారు. 2008లో రాజకీయాల్లో వచ్చారు. సోదరుడు మెగా స్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో యువ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. కామన్‌మెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ ( సీఎంపీఎఫ్) ట్రస్ట్ ద్వారా సేవలందించారు.

ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్‌లో విలీనం తర్వాత బయటకు వచ్చి 2014లో జనసేన పార్టీ స్థాపించారు. 2022లో భీమ్లా నాయక్ చిత్రం తర్వాత తదుపరి రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు. అప్పట్నుంచి ప్రజా సమస్యలపై పోరాడు తున్నారు. ఎపి రాజకీయాల్లో కూటమి భారీ విజయానికి చెరగని ముద్ర వేసిన కొణిదెల పవన్ కళ్యాణ్‌కి మంత్రి వర్గంలో సముచిత స్థానం దక్కింది.

## భారతీయ రైల్వేను ప్రపంచంలోనే అత్యుత్తమ రైల్వేగా రూపొందించాలి

### - రైల్వే బోర్డు సభ్యులతో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన రైల్వేశాఖ సహాయ మంత్రి రవనీత్ సింగ్

**గుంతకల్లు రైల్వే, జూన్ 12 ప్రభాతవార్త** భారతీయ రైల్వేను ప్రపంచంలోనే అత్యుత్తమ రైల్వేగా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రైల్వేశాఖ సహాయ మ ంత్రి రవనీత్ సింగ్ కోరారు. భారతీయ రైల్వే సహాయ మంత్రిగా నియమితులైన ఆయన రైల్వే భవన్‌లో బాధ్యతలు చేపట్టిన అనంతరం బుధవారం రైల్వే బోర్డు చైర్‌పర్స న్ సిఇఒ జయవర్మ సిన్హాతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో రైల్వే బోర్డుకు చెందిన ట్రాక్షన్, ఇంజినీరింగ్, ట్రాఫిక్, రోలింగ్ స్టాక్, సిగ్నలింగ్, మిటీరియల్, హెచ్ఆర్, ఫైనానన్స్, సెక్యూరిటీ, భద్రత, ఆరోగ్యం విభాగాల సభ్యులు, రైల్వేల పనితీరు, విధి విధానాల గురించి సంక్షిప్త అవలోకనాన్ని అందజేశారు. భారతీయ రైల్వేలో కొనసాగుతున్న వివిధ కార్యకలాపాల గురించి మంత్రికి వివరించారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ కలలను సాకారం చేసేందుకు, భారతీయ రైల్వేలను ప్రపంచంలోనే అత్యుత్తమ రైల్వేలలో ఒకటిగా రూపొందించడానికి అధికారులు, సిబ్బంది సమిష్టిగా ఒక బృందంగా సమిష్టి కృషి చేయాలని ఆయన కోరారు. సామాన్య ప్రజలకు మెరుగైన సౌకర్యవంతమైన రైల్వే రవాణా వ్యవస్థలో భారతీయ రైల్వేలు అన్ని వర్గాలకు చెందిన ప్రత్యేకించి పేద ప్రజలకు సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రైల్వే రంగంలో మరిన్ని ఉత్తమ సేవలను అందించేందుకు అన్ని విధాలా కృషి చేయాలన్నారు.

## భారత్‌లో నాలుగేళ్ల చిన్నారికి బర్డ్‌ఫ్లూ..

### వెల్లడించిన డబ్ల్యుహెచ్‌ఒ

**న్యూఢిల్లీ, జూన్ 12:** భారత్‌లో నాలుగేళ్ల చిన్నారికి బర్డ్‌ఫ్లూ సంక్రమించినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. సాధారణంగా పక్షులకు సోకే బర్డ్‌ఫ్లూ అడపాదడపా మనుషుల్లో కూడా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే పశ్చిమబెంగాల్‌లో ఈ కేసు వెలుగుచూసింది. తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు, జ్వరంతో బాధపడిన ఆ చిన్నారిని ఫిబ్రవరిలో ఆసుపత్రిలో చేర్చారు. ఐసియులో ఉంచి చికిత్స అందించారు. కోలుకున్న తర్వాత కొద్దిరోజుల క్రితమే ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. ఆ చిన్నారి ఇంటితో పాటు సమీపంలో కోళ్లు ఎక్కువగా ఉండేవని ఆరోగ్యసంస్థ పేర్కొంది. అయితే ఆ కుటుంబంలో మరెవరికీ ఈ వైరస్ నిర్ధారణ కాలేదని తెలిపింది. భారత్‌లో హెచ్ 9ఎన్2 బర్డ్‌ఫ్లూను మనుషుల్లో గుర్తించడం ఇది రెండోసారి. 2019లో ఒకరు దీని బారినపడ్డారని డబ్ల్యుహెచ్‌ఓ తెలిపింది. ఈ వైరస్ రకంతో వ్యాధి లక్షణాలు స్వల్పంగా ఉంటాయని వెల్లడించింది. ఇదిలా ఉంటే బర్డ్‌ఫ్లూ హెచ్5ఎన్2 వేరియంట్‌తో మెక్సికోలో ఓ వ్యక్తి మరణించినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ వైరస్ వల్ల ప్రపంచంలో నమోదైన తొలి మరణం అదే అని వెల్లడించింది. అయితే పౌల్ట్రీ, జంతువుల వద్దకు అతడు వెళ్లిన ఆధారాలు కూడా లేవని తెలిపింది. ఆయనకు మొదటి నుంచే కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నాయని వాటి వల్ల పరిస్థితి మరింత దిగజారి ఉండవచ్చని పేర్కొంది.

## రాయ్‌బరేలి లేదా వయనాడ్

### సందిగ్ధంలో రాహుల్‌గాంధీ



**వాయనాడు, జూన్ 12:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ సందిగ్ధంలో పడ్డారు. సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ రెండు నియోజకవర్గాల్లోపోటీచేసి రెండుచోట్లాకూడా భారీ మెజార్టీతో గెలిచారు. కేరళలోని వాయనాడు, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలిల్లో ఆయన గెలుపొందిన సంగతి తెలిసిందే. అయితే రెండింటిలో ఏదో ఒక నియోజకవర్గంలోనే ఆయన కొనసాగాల్సి ఉంది. దీనిపై తాను ఎటూ తేల్చుకోలేకపోతున్నానని త్వరలోనే ఒక నిర్ణయం ప్రకటిస్తానని అన్నారు. తాను ఎలాంటి నిర్ణయం తీసుకుంటున్నది త్వరలోనే మీరు చూడబోతున్నారని వాయనాడు పర్యటనలో రాహుల్ నియోజకవర్గ ప్రజలకు స్పష్టంచేసారు. నియోజకవర్గంనుంచి భారీ మెజార్టీతో గెలిచిన తర్వాత తొలిసారిగా ఆయన నియోజకవర్గంలో పర్యటించారు. కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశంలో కూడా రాహుల్ రెండింటిలో ఒక నియోజకవర్గానికి రాజీనామాచేయనున్నట్లుపార్టీ పెద్దలకు చెప్పారు. మరికొద్దిరోజుల్లోనే పార్టీ పెద్దలు రాహుల్ నిర్ణయాన్ని ప్రకటించనున్నారని తెలుస్తోంది. ఈసందర్భంగానే రాహుల్‌ప్రధాని మోడీపై సెటైర్లు వేసారు. తాను ప్రధాని మోడీ లాగా దేవుడు పంపించిన మనిషిని కాదని, తనకు పేద ప్రజలు, దేశమే దైవం అని అన్నారు. అయోధ్యప్రజలచేతిలో బిజెపి ఓడినట్లే వారణాసిలో తన చెల్లెలు పోటీచేసి ఉంటే ప్రధాని మోడీ ఓటమి చవిచూసేవారన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సీట్లను సొంతంగా గెలుచుకోనందుకు మోడీ నైతిక బాధ్యత వహించాలని రాహుల్ సవాల్‌చేసారు. ఎన్నికలముందు రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ బిజెపి నాయకులు మాట్లాడారని, అయితే అదే రాజ్యాంగానికి ప్రమాణస్వీకారం వేళ మోడీ దండంపెట్టుకున్నారని ఎద్దేవాచేసారు. దేశప్రజలు వారికి ఏంకావాలో ప్రధానికి స్పష్టంగా తెలిసేలా చేసారన్నారు. ఆదాని అంబానీలకు మేలుచేసేందుకే బహుశా దేవుడు మోడీని పంపించి ఉంటాడని ఛలోక్తులు విసిరారు. మోడీ పరమాత్మ అన్ని నిర్ణయాలను ఆదాని అంబానిలకు అనుకూలంగా తీసు కుంటారని ఎద్దేవాచేసారు. ముంబయి ఎయిర్ పోర్టు, లక్నో ఎయిర్‌పోర్టు, పవర్‌ప్లాంట్‌లను ఆదానికి కట్టబెట్టాలని ఆపరమాత్మ మోడీని కోరారన్నారు. తనకు దేశంలోని పేదలందరూ వాయనాడు ప్రజలు దేవుళ్లనిరాహుల్ స్పష్టం చేసారు.

## కేంద్రంలో కొత్త మంత్రుల్లో ఆరుగురు శత కోటీశ్వరులు

# 28మందిపై క్రిమినల్ కేసులు

**న్యూఢిల్లీ, జూన్12:** కేంద్రంలో కొత్తగా కొలువుదీరిన మంత్రి మండలి సభ్యుల్లో 99 శాతం లేదా 70 మంది కోటీశ్వరులేనని ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం ఓ నివేదికలో తెలిపింది. మంత్రుల సగటు ఆస్తి రూ.107.94 కోట్లని వెల్లడించింది. మంత్రుల్లో ఆరుగురు రూ.100 కోట్లు అంతకన్నా ఎక్కువ ఆస్తులను ప్రకటించారని పేర్కొంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రూ.5,705.47 కోట్ల ఆస్తులు ప్రకటించి ఈ జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. ఆ తర్వాత రూ.424. 75 కోట్ల విలువైన ఆస్తులు ప్రకటించిన కేంద్ర కమ్యూనికేషన్లు, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా రెండో స్థానంలో ఉన్నారు. ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమార్‌స్వామి రూ.217.23 కోట్ల విలువైన ఆస్తులతో మూడో స్థానంలో నిలిచారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా, 71 మంది కేంద్రమంత్రులు, సహాయమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. మంత్రులుగా ప్రమాణం చేసిన 71 మందిలో 66 శాతం మంది వయసు 51 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల మధ్య ఉంది. 51 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న మంత్రులు 22 మంది ఉన్నారు. 24 శాతం మంది మంత్రులు లేదా 17 మంది వయసు 31 ఏళ్ల నుంచి 50 ఏళ్ల మధ్య ఉండగా, వారిలో ఇద్దరి వయసు 31,40 మధ్య ఉండడం విశేషం. కొత్త మంత్రుల్లో 28 మందిపై క్రిమినల్ కేసులు ఉండగా, వారిలో 19 మందిపై హత్యాయత్నం, మహిళలపై నేరాలు, విద్వేష ప్రసంగం వంటిఅభియోగాలతో తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఎడిఆర్ విశ్లేషణలో వెల్లడయింది. పోర్టులు, నౌకాయానం, జలరవాణా శాఖ సహాయమంత్రి శాంతను ఠాకుర్, విద్య, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ సహాయమంత్రి సుఖాంత మజుందార్‌లు ఐపిసి 307 కింద హత్యాయత్నం అభియోగాలను ఎదుర్కొంటున్నారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్, పెట్రోలియం,

సహజవాయువు, పర్యాటక శాఖల సహాయమంత్రి సురేష్‌గోపి సహా అయిదుగురు మంత్రులపై మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు నమోదయ్యాయి. మంత్రిమండలి సభ్యుల్లో 11 మంది విద్యార్హత 12వ తరగి మాత్రమే. అదే సమయంలో 57 మంది మంత్రుల విద్యార్హత గ్రాడ్యుయేట్ లేదా అంతకంటే ఎక్కువగా ఉంది.



## అత్తయ్యను 95 సార్లు పొడిచి చంపిన కోడలికి మరణశిక్ష

**రేవా(మధ్యప్రదేశ్), జూన్ 12:** వరుసకు అత్తయ్యే మహిళను 95 సార్లు పొడిచి హత్యచేసిన 24 ఏళ్ల యువతికి రేవా కోర్టు మరణశిక్ష విదించింది. రేవా జిల్లాలోని నాల్గవ అదనపు సెషన్స్ జడ్జి పద్మాజాతవ్ ఈ తీర్పు వెలువరించారు. తన 50 ఏళ్ల అత్త సరోజ్ కోల్‌ను పొడిచి చంపిందని కోడలు కంచన్‌కోల్‌కు మరణశిక్ష విధించినట్లు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వికాస్ ద్వివేది తెలిపారు. మంగావా పోలీస్‌స్టేషన్‌పరిధిలోని అత్రేలా గ్రామంలో ఈసంఘటన జరిగింది. అక్కడే నివసిస్తున్న కంచన్ తన అత్తను ఒక కొడవలితో 95 సార్లు పొడిచిందని పోలీసులు కేసునమోదుచేసి కోర్టుకు హాజరుపరిచారు. 2022 జులై 12వ తేదీ ఈ సంఘటన జరిగింది. హత్యజరిగిన సమయంలో వృద్ధురాలు ఇంట్లో ఒక్కరే ఉన్నట్లు పోలీసులకు విచారణలో తెలిపింది. ఆమె కుమారుడు పోలీసులకు సమాచారం అందించి ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడే డాక్టర్లు ఆమెను చనిపోయాకా తీసుకువచ్చారని డిక్లేర్‌చేసారని వికాస్ ద్వివేది తెలిపారు. బాధితురాలు సరోజ్‌కోల్ భర్త వాల్మీక్‌కోల్ కూడా ఈ కేసులో సహనిందితుడిగా ఉన్నట్లు ఎపిపి తెలిపారు. అత్తను హత్యచేసేందుకు మామ పురికొలిపాడని అయితే సాక్ష్యాధారాలు లభించకపోవడంతో ఆతడిపై అభియోగాలనుకొట్టివేసారని ఎపిపి తెలిపారు.

## నా భర్త సిఎం అని టివిలో వచ్చాకే తెలిసింది!

### ఒడిశా కొత్త సిఎం సతీమణి ప్రియాంక



**భువనేశ్వర్, జూన్ 12 :** ఒడిశాకు కొత్త ముఖ్యమంత్రి ఎన్నికైన మోహన్ చరణ మాఝి నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సీఎం పదవి దక్కడంపై ఆయన కుటుంబం అమితానందం వ్యక్తం చేస్తోంది. శాసనసభ్యులంతా ఆయన్న ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించింది. మోహన్ చరణ మాఝి సీఎంగా ప్రమాణం చేయనున్నారు. మీడియాలో ఈ వార్త చూసిన ఆయన కుటుంబం సంభ్రమాశ్చర్యాలకు గురైంది. ఇలాంటి ఓ సందర్భం ఒకటి వస్తుందని అనుకోలేదంటూ మీడియా ఆనందం వ్యక్తం చేసింది. మోహన్ సతీమణి ప్రియాంక మాట్లాడుతూ.. 'నా భర్త సీఎం అవుతారని నెనెప్పుడు అనుకోలేదు. ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని భావించా. ఇది మాకు చాలా గొప్పవిషయం' అని చెప్పారు. కొత్త మంత్రి ఎవరొస్తారా..? అని టీవీని చూస్తున్న తమకు ఈ విషయం తెలిసిందన్నారు. రాష్ట్ర ప్రజలు సంక్షేమ దిశగా ఆయన పాలన సాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 'యువకుడిగా ఉన్నప్పుడే తోటివారికి సహాయం చేయడంలో ముందుండేవాడు. సర్పంచ్, ఎమ్మెల్యేగా పనిచేసిన నా కుమారుడు ఇప్పుడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగాడు' అని ఆయన తల్లి బాలే మాఝి పుత్రోత్సాహం పొందారు. మోహన్‌కు ఇద్దరు కుమారులు. తమ స్నేహితులు ట్రీట్ అడుగుతున్నారంటూ వారు వెల్లడించారు. ఆయన స్వస్థలం రైకలాలో గ్రామస్థులు సంబరాలు చేసుకున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన హేమానంద బిస్వాల్, గిరిధర్ గమాంగ్ మాత్రమే ఒడిశాకు గిరిజన ముఖ్యమంత్రులుగా పనిచేయగా, ఇప్పుడు మాఝి మూడో గిరిజన ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యత చేపట్టనున్నారు. ఆయన తండ్రి సెక్యూరిటీ గార్డుగా పనిచేసేవారు. 1997 నుంచి 2000 వరకు మాఝి సర్పంచ్‌గా పనిచేశాడు. దాంతోపాటు బీజేపీ గిరిజన మోర్చాకు ప్రధాన కార్యదర్శిగా ఉండేవారు. న్యాయశాస్త్ర పట్టభద్రుడైన మాఝి.. కెఝుర్ అసెంబ్లీ నుంచి నాలుగుసార్లు 2000, 2009, 2019, మళ్లీ 2024లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019 నుంచి 2024 వరకూ శాసనసభలో బీజేపీ సభాపక్ష కార్యదర్శిగా, చీఫ్ విప్‌గా విధులు నిర్వహించారు.



## రూ.300 కోట్ల ఆస్తికోసం మామను హత్యచేయించిన కోడలు

**నాగ్‌పూర్, జూన్ 12:** మహారాష్ట్ర పోలీసులు కేసుల దర్యాప్తులో నంబర్‌వన్ టీమ్ అని దేశవ్యాప్తంగా పేరున్న సంగతి తెలిసిందే. 82 ఏళ్ల వృద్ధుడిని హిట్ అండ్ రన్ కేసును పరిశోధించిన నాగ్‌పూర్‌పోలీసులు ఇది ప్రమాదం కాదు కుట్రపూరిత హత్య అని నిగ్గుతేల్చారు. అందులోనూ ఈ కుట్రకు పాల్పడిందికూడా స్వయంగా ఆతని కోడలే కావడంతో మరింత ఆశ్చర్యం కలిగించింది. ఆ వృద్ధుడికి ఉన్న 300 కోట్ల ఆస్థిని కాజేసేందుకే కోడలు ఈకుట్రకు పాల్పడినట్లు పోలీసులు తేల్చారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న అర్చనా మనీష్ పుట్టేవార్‌ను పోలీసులు గత వారంలో అరెస్టుచేసారు. పక్షంరోజులక్రితం ఆమె మామగారు పురుషోత్తం పుట్టేవార్‌పైనుంచి ఒక కారు దూసుకుపోవడంతో హత్యకు గురయ్యాడు. ఈకేసులో దర్యాప్తుచేసిన పోలీసులు కోడలే ప్రధాన నిందితురాలని తేల్చారు. అర్చన ఆమె మామను హత్యచేసేందుకు కోటి రూపాయలు ఖర్చుచేసి కొంతమందిని కిరాయికి తీసుకుందని, ఒకసారి వినియోగించిన కారును కొనుగోలుచేసేందుకు ఆమె ఈ నిందితులకు సొమ్ములు ఇచ్చింది. ఈకారుతోనే వారు ఆమె మామగారిని ఢీకొట్టి వెళ్లిపోయారు. నిజానికి హత్యజరిగినా చూసేవారికి కేవలం ప్రమాదంగా మాత్రమే కనిపించింది. 53 ఏళ్ల ఈ మహిళ తన భర్త డ్రైవర్ బాగ్డే, మరో ఇద్దరు నిందితులను కిరాయికి తీసుకుంది. మరో నిందితుడు నీరజ్ నింజే, సచిన్ ధార్మిక్‌లు కూడా ఈ హత్యలో పాలుపంచుకున్నాడు. పోలీసులు వారిపై హత్య అభియోగాలతో కేసులునమోదుచేసారు. మోటారు వాహణ చట్టంకిందకూడా మరో కేసు నమోదుచేసి రెండు కార్లు, బంగారు ఆభరణాలు, మొబైల్‌ఫోన్లను సీజ్‌చేసారు. హత్యకు ప్లాన్‌చేసిన రోజున పురుషోత్తం పుట్టేవార్ తన భార్య శకుంతలను కలిసేందుకు ఆసుపత్రికి వెళ్లారు. ఆమె శస్త్రచికిత్స నుంచి కోలుకుంటున్నది. తిరిగి వస్తున్న సమయంలోనే హంతకులు అద్దెకు తీసుకున్న కారును ఆయనపైనుంచి పోనిచ్చారు. పుట్టేవార్ కుమారుడు అర్చన భర్త మనీష్ వైద్యుడుకావడంతో ఆసుపత్రిలోనే ఆపరేషన్ చేయించున్న భార్యను చూసి తిరిగి వస్తున్న క్రమంలో ఈ హత్యజరిగింది. అంతేకాకుండా టౌన్‌ప్లానింగ్ విభాగంలో పుట్టేవార్ పనులు కూడా చాలా అవకతవకలున్నట్లు తేలింది. ఆమెపై అనేక ఫిర్యాదులున్నాయి. ఇప్పటివరకూ ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆమెకు రాజకీయ పలుకుబడి కూడా ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణం. అక్రమ లే అవుట్‌లకు అనుమివ్వడం, నిబంధనలను అతిక్రమించి ప్లాన్లు అప్రూవ్‌చేయడం వంటివి అనేకం ఆమె పరిధిలోజరిగాయని తేలింది. ఆమె స్వయంగా తన మామనే హత్యచేయించిన కేసులో ఇపుడు ఆమె విధినిర్వహణలోని అక్రమాలు అవినీతి, అవకతవకలపైనా మరింత లోతుగా దర్యాప్తుచేయాలని నాగ్‌పూర్ పోలీసులు నిర్ణయించారు.

## ఎన్‌కౌంటర్‌కు ముందు ఇంటింటికీ తిరిగి మంచినీళ్లడిగిన ఉగ్రవాదులు



### గ్రామస్తులు అనుమానంతో కాల్పులు చుట్టుముట్టిన భద్రతా బలగాలు

### ఇద్దరు ఉగ్రవాదులు హతం, సిఆర్‌పిఎఫ్ జవాను మృతి

**శ్రీనగర్, జూన్ 12:** జమ్ములోని కతువ జిల్లాలో కాల్పులు జరిపిన ఉగ్రవాదులు ఇద్దరిని భద్రతా దళాలు మట్టుపెట్టాయి. ఈ ఎదురుకాల్పుల్లో పారా మిలిటరీ సైనికుడు కూడా ఒకరు చనిపోయారు. జమ్ములో రాత్రిపూట జరిగిన రెండు ఎన్‌కౌంటర్లు తెల్లవారేవరకూ కొనసాగాయి. దోడా వద్ద జరిగిన కాల్పుల్లో ఐదుగురు సైనికులు, ఒక ప్రత్యేక పోలీస్ అధికారికి గాయాలయ్యాయి. ఉగ్రవాదులు ఆర్మీపోస్టుపై దాడులకు తెగబడటంతో ఎదురు కాల్పులు జరిపారు. అంతకుముందు రెండు రోజుల ముందే ఉగ్రవాదులు జమ్ములో ఒక యాత్రీకుల బస్సుపై దాడిచేసి తొమ్మిదిమందిని హత్యచేయడంతోపాటు 33 మందిని తీవ్ర గాయాలపాలుచేసిన సంగతి తెలిసిందే. జమ్ముజోన్ అదనపు డిజిపి కతువాలో ఉగ్రవాదుల ఏరివేతను పర్యవేక్షిస్తున్నారు. ఈ ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్ల వివరాలను ఆయన మీడియాకు విడుదలచేసారు. దోడా సంఘటనలో ఉగ్రవాదులు పోలీసులు, రాష్ట్రీయ రైఫిల్స్ ఉన్న ఆర్మీబేస్ ఛత్తర్‌గాలా వద్ద గత రాత్రి ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని అదనపు డిజి వివరించారు. చత్తర్‌గాలావద్దనే ఎగువ ప్రాంతంలో ఉగ్రవాదులు, ఆర్మీకి ఎన్‌కౌంటర్ తీవ్ర స్థాయిలో కొనసాగిందన్నారు. కతువా దాడిలో ఇద్దరు ఉగ్రవాదులు పాల్గొన్నారని, గత రాత్రి ఒకడు చనిపోయాడు. రెండో ఉగ్రవాది అమెరికా తయారీ ఎం4 కార్బైన్ అస్సాల్ట్ రైఫిల్‌తో ఉన్నట్లు గుర్తించిన దళాలు చుట్టుముట్టాయి. చివరకు బుధవారం ఉదయం ఆతడిని మట్టుపెట్టారు. ఉగ్రవాదులు ఇంటింటికి తిరిగి నీటిని అడిగారు. దీనితో గ్రామస్తులకు అనుమానాలు వచ్చాయి.

కొందరు గ్రామస్తులు ప్రశ్నించి నందుకు కాల్పులకు తెగబడినట్లు కూడా పోలీసులు తెలిపారు. ఒక పౌరుడు ఈ కాల్పుల్లో గాయపడ్డాడు. అనేకమందికి గాయాలు, ముగ్గురుచనిపోయారన్న వార్తలు వాస్తవం కాదన్నారు. సిఆర్‌పిఎఫ్ జవాను ఒకరు ఈకాల్పుల్లో చనిపోయాడు.

కతువా దాడి తాజా చొరబాట్లను స్పష్టంచేస్తోందని తెలిపారు. ఈ దాడులతోనే జమ్ముప్రాంతంలో ఉగ్రవాదులు చొరబాట్లకు భారీగా యత్నిస్తున్నట్లు భద్రతా దళాలు అనుమానిస్తున్నాయి.



## టికెట్‌లేని ప్రయాణికులతో వందేభారత్ రష్..

**లక్నో, జూన్ 12 :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన వందేభారత్. టికెట్ లేని ప్రయాణికులతో కిక్కిరిసిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై రైల్వేశాఖ స్పందించింది. సాధారణ రైళ్లు సామాన్య ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటాయి. కొందరు టికెట్ కొనుగోలు చేయకుండా ప్రయాణిస్తూ టీసీకి దొరికిపోయిన సందర్భాలు చాలానే చూశాం. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన వందేభారత్ రైలులోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉన్న వీడియో ఒకటి నెట్టింట వైరల్‌గా మారింది. అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన ఈ రైలు..టికెట్ కొనుగోలు చేయకుండా ప్రయాణిస్తున్న వారితో కిటకిటలాడింది. లక్నో నుంచి డెహ్రాడూన్ మధ్య ప్రయాణించిన వీడియోను షేర్‌చేసిన ఓ వ్యక్తి ప్రీమియం రైలులో ఈ పరిస్థితి తలెత్తడంపై ఆందోళన వ్యక్తం చేశారు. నెటిజన్లు స్పందిస్తూ.. దేశంలో మరికొన్ని రైళ్లను నిర్మించడం లేదా బోగీలను పెంచే ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. వైరల్‌గా మారిన ఈ వీడియోపై ఉత్తర రైల్వేశాఖ స్పందించింది. ఇది పాత వీడియో అని స్పష్టం చేసింది. 'కొందరు రైతులు బలవంతంగా రైలులోకి ఎక్కినప్పుడు జరిగిన సంఘటన ఇది. పాత వీడియోను ప్రస్తుతం షేర్ చేశారు. దయచేసి ఇలాంటివి ప్రచారం చేయకండి. ప్రయాణికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోండి' అని ఎక్స్ వేదికగా పేర్కొంది.

## ఎన్సీపి అజిత్ వర్గం నుంచి భార్యకు రాజ్యసభ?



**ముంబయి, జూన్ 12:** మహారాష్ట్రలో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత ఇపుడు రాజ్యసభ ఎన్నికలపై గురిపెట్టాయి రాజకీయ పార్టీలు. అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ ఈసారి తన భార్య సునేత్రను కాని లేదా కుమారుడు పార్థ్ పవార్‌ను కాని రాజ్యసభ ఎన్నికల్లో పోటీచేయించాలని నిర్ణయించారు. రాజ్యసభకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్‌పటేల్ రాజీనామాచేసారు. ఫిబ్రవరిలో ఆయన ఎగువసభకు మళ్లీఎన్నికయ్యారు. అజిత్‌పవార్ మంత్రులు, ఎ మ్మెల్యేలకు సునేత్ర పవార్ నామినేషన్‌పై వివరించాలనిచూస్తున్నట్లు సమాచారం. ఆమె పేరునే ఖరారుచేసినట్లు తేలింది. ఎన్సీపీ ఎస్‌పి విభాగానికిచెక్‌పెట్టేందుకే ఇపుడు సునేత్ర పవార్‌ను రాజ్యసభకు పంపించాలని చూస్తున్నారు. ఆమెపై పోటీచేసిన సుప్రియా సూలే బారామతినుంచి ఎన్నికయానయరు. ఇపుడు రాజ్యసభకు సునేత్ర కానీ ఆమె కుమారుడు పార్థ్‌పవార్‌ను కాని పంపించాలని చూస్తున్నారు. ఇద్దరూ కూడా లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చవిచూసారు. బారామతినుంచి సునేత్రపోటీచేసి శరద్‌పవార్‌కుమార్తె సుప్రియా సూలే చేతిలో ఓటమి పాలయ్యారు. 2019లో పార్థ్ కూడా మావల్ లోక్సభ స్థానంనుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. శివసేన అభ్యర్థి శ్రీరంగ్ బార్నే ఆయనపై గెలిచారు. ఇపుడు రాజ్యసభ సీటుపై కన్నేసిన అజిత్‌కుమారుడు ఎన్సీపీ వర్కింగ్‌ప్రెసిడెంట్‌ప్రఫుల్ పటేల్, రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌తత్కారేను కలిసి 45 నిమిషాలపాటు చర్చలుజరిపారు. నారిమన్ పాయింట్‌లోని పార్టీకార్యాలయంలోనే వీరు కలుసుకున్నారు.

గతంలో ఫిబ్రవరిలో కూడా ఒకసారి పార్థ్ రాజ్యసభపై దృష్టిపెట్టి కసరత్తులుచేసారు. అయితే పార్టీనాయకత్వం ఆయన్ను వ్యతిరేకించింది. గురువారమేరాజ్యసభ నామినేషన్లకు చివరిరోజు కావడంతో పవార్ కుటుంబ

## రామ మందిరంతో అయోధ్యలో ఓట్లు వస్తాయనుకున్నారు.. శరద్‌పవార్!



**ముంబయి,జూన్ 12 :** ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తమ ఓట్ల ద్వారా ప్రజాస్వామ్యానికి ఉన్న శక్తి చాటిచెప్పారని ఎన్సీపీ(ఎస్పీ) నాయకుడు శరద్‌పవార్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ద్వారా ప్రజలు రాజకీయాలును ఎలా సరిదిద్దగలరో చూపించారని ఎన్సీపీ (ఎస్పీ)నాయకుడు శరద్ పవార్ అన్నారు. బీజేపీ అభ్యర్థిని ఓడించడం ద్వారా అయోధ్య ప్రజలు మతపరమైన రాజకీయాలను ప్రోత్సహించవద్దని చెప్పకనే చెప్పారన్నారు. ప్రజలు రాజకీయాలను, మత విశ్వాసాలను కలిపి చూడరని ముందే ఊహించారన్నారు. బారామతిలో జరిగిన ఓ సమావేశంలో పవార్ మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం ఎన్నికల్లో 300 కంటే ఎక్కువ సీట్లు సాధించిన బీజేపీ ఈసారి 240 సీట్లుతో సరిపెట్టుకుందన్నారు. 'బీజేపీ రామమందిరాన్ని ఎన్నికల ఎజెండాగా ఉపయోగించుకుకోవాలని అనుకుంది. కానీ మన దేశప్రజలు చాలా తెలివైనవారు. ఆలయం పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని గ్రహించారు. అందుకే కాషాయ పార్టీకి 60 సీట్లు తగ్గాయి. ఈ విషయంలో ఉత్తరప్రదేశ్ కీలక పాత్ర పోషించింది. ఇక్కడి ప్రజలు వారు అనుకున్న దానికంటే భిన్నమైన తీర్పు ఇచ్చారు. ఒక విధంగా చూస్తే బీజేపీ ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది' అని శరద్ పవార్ అన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం చెక్కుచెదరకుండా ఉందని దానిని అంతం చేయడం రాజకీయాల వల్ల సాధ్యం కాదని ఆయన వ్యాఖ్యానించారు. గత 10 ఏళ్లుగా అధికారంలో ఉన్నవారు వారికి నచ్చిన విధంగా మార్పులు చేశారని అందువల్లే ప్రజలు వారిని తిరిగి నేలమీదకు తెచ్చారని విమర్శించారు. ఇప్పుడు

మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సొంతంగా సాధించిన మెజారిటీతో కాదన్నారు. చంద్రబాబు నాయకుడు(టీడీపీ), నితీష్‌కుమార్(జేడీయు), సహాయం తీసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు.

## అంత్యక్రియలు జరిగిన 13 రోజుల తర్వాత ఇంటికి తిరిగొచ్చిన వ్యక్తి!

**భోపాల్, జూన్12:** రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తిని గుర్తించిన ఒక కుటుంబం మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించింది. అయితే పెద్ద కర్మ ముందు రోజు ఆ వ్యక్తి తన కుటుంబానికి ఫోన్ చేశాడు. ఆ తర్వాత ఇంటికి తిరిగి వచ్చాడు. అతడు బతికే ఉన్నాడని తెలుసుకున్న కుటుంబం షాక్ అయింది. మధ్యప్రదేశ్‌లోని షియోపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లహచోరా గ్రామానికి చెందిన సురేంద్రశర్మ, రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని క్లాత్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. కాగా రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్ సమీపంలోని సుర్వాల్‌లో గత నెలలో రోడ్డు ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని గుర్తించాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఒక ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఆ వ్యక్తిని సురేంద్రగా అతడి కుటుంబ సభ్యులు గుర్తించారు. జైపూర్‌లోని ఆసుపత్రికి వారు తరలిచగా చికిత్స పొందుతూ అతడు మరణించాడు. దీంతో రాజస్థాన్ పోలీసులు పోస్ట్‌మార్టం తర్వాత ఆ వ్యక్తి మృతదేహాన్ని సురేంద్ర కుటుంబానికి అప్పగించారు. మే 28న అంత్యక్రియలు నిర్వహించారు. మరోవైపు 13వ రోజున సురేంద్రకు దశ దిన కర్మలు చేసేందుకు అతడి కుటుంబం సిద్ధమైంది. అయితే ముందు రోజు సురేంద్ర నుంచి ఫోన్ వచ్చింది. నమ్మని సోదరుడు వీడియో కాల్ చేయాలని చెప్పాడు. అతడు వీడియో కాల్ చేయగా సురేంద్ర బతికే ఉన్నాడని కుటుంబ సభ్యులు తెలుసుకుని షాక్ అయ్యారు. వెంటనే ఇంటికి తిరిగి రావాలన్నారు. అలాగే 13 రోజున నిర్వహించాల్సిన కర్మకాండలను వాయిదా వేశారు. కాగా ఇంటికి తిరిగి వచ్చిన సురేంద్ర తన ఫోన్ పాడైందని తెలిపాడు. అందుకే రెండు నెలలుగా కుటుంబానికి ఫోన్ చేయలేదని చెప్పాడు. అయితే అతడు బతికే ఉన్నాడని రాజస్థాన్ పోలీసులకు తెలిసింది. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని తప్పుగా గుర్తించిమృతదేహానికి



అంత్యక్రియలు నిర్వహించిన సురేంద్ర కుటుంబంపై దర్యాప్తు చేస్తున్నారు.

## భద్రతా విధుల నుంచి తప్పకోనున్న 'బ్లాక్ క్యాట్'

**న్యూఢిల్లీ, జూన్ 12 :** దేశంలోని ప్రముఖ భద్రతా తీరుతెన్నులు కేంద్రంలో కొత్తగా కొలువుదీరిన మోడీ ప్రభుత్వం సమీక్షించనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించారు. దేశంలోని ప్రముఖుల భద్రతా తీరుతెన్నులు కేంద్రంలో కొత్తగా కొలువుదీరిన మోడీ ప్రభుత్వం సమీక్షించనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఆ దిశగా అడుగులు పడినట్లు, కేంద్ర హోంమంత్రి శాఖ కసరత్తు చేపడుతోందని పేర్కొన్నాయి. వీఐపీలకు వ్యక్తిగత భద్రత విధుల్లో ఉన్న ఎన్‌ఎస్‌జీ కమెండోలతో పాటు ఐటీబీపీ సిబ్బందినీ ఉపసంహరించనున్నారు. 'జడ్' విభాగంలోని తొమ్మిది కేటగిరీల్లో ఉన్న వారి రక్షణ బాధ్యతలను సీఆర్పీఎఫ్‌కు, సీఐఎస్‌ఎఫ్‌లోని స్పెషల్ సెక్యూరిటీ గ్రూఫ్ (ఎస్‌ఎస్‌జీ)కు అప్పగించనున్నట్లు తెలుస్తోంది.

## బి.హెచ్.సిరీస్ వాహనదారులు వెంటనే పన్ను చెల్లించాలి

మాధవధార, జూన్12, ప్రభాతవార్త



బి.హెచ్.సిరీస్ రిజిస్ట్రేషన్ సెంబర్లతో ఆంధ్రప్రదేశ్‌లో తిరుగుతున్న వాహనాలకు సంబంధించిన వాహనదారులు వెంటనే పన్నును చెల్లించాలని తెలియజేయడమైనది. ఒకే దేశం, ఒకే రిజిస్ట్రేషన్ విధానంతో ఏర్పాటు చేయబడిన భారత్ రిజిస్ట్రేషన్ నెంబరును కలిగి ఉంటే, అటే నెంబరుతో దేశ వ్యాప్తంగా వాహనమును వినియోగించుకోవచ్చు అన్న ఆలోచనలో వినియోగదారులు ఉన్నారు, కాని బి.హెచ్.రిజిస్ట్రేషనుతో పాటు, సంబంధిత రాష్ట్రం పన్ను చెల్లించి మాత్రమే అట్టి వాహనాన్ని వినియోగించాలి. బి.హెచ్ రిజిస్ట్రేషన్ నెంబరుతో ఒక రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ అయితే ఆ వాహనాన్ని అదే రాష్ట్రంలో వినియోగించాలి. ఒక వేళ వాహనదారుడు తన వాహనాన్ని వేరే రాష్ట్రంలో వినియోగించాలి. అని అనుకుంటే సంబంధిత రాష్ట్రంలో పన్ను విధానాన్ని బట్టి మోటారు వాహనాల పన్నును చెల్లించి వినియోగించుకోవాలి. వాహనాన్ని ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, 4 లేదా ఎక్కువ రాష్ట్రాలలో కార్యాలయాలు కలిగిన ప్రవేటు కంపెనీల ఉద్యోగస్తులు, తాము పని చేసే ప్రదేశం ఉన్న రాష్ట్రంలో లేదా శాశ్వత చిరునామా కలిగిన రాష్ట్రం, ఈ రెండింటిలో, ఏ ప్రదేశంలో వాహనాన్ని ఉపయోగిందాలనుకుంటారో, అదే రాష్ట్రంలో వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోని, సంబంధిత రాష్ట్రం మోటారు వాహనం పన్నును చెల్లించి వాహనాన్ని వినియోగించుకోవాలి. దీనికి భిన్నంగా కొంత మంది అరుణాచల్ ప్రదేశ్ లేదా ఇతర రాష్ట్రాలలో వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేసుకొని సంబంధిత రాష్ట్రంలో పన్ను చెల్లించి, ఆంధ్రప్రదేశ్‌లో మోటారు వాహనాల పన్నును చెల్లించకుండా వాహనాన్ని వినియోగిస్తున్నారు. అట్టి వాహనాదారులు వెంటనే తమ వాహనానికి సంబంధించిన మోటారు. వాహనాల పన్నును ఉప రవాణా కమీషనర్ వారి కార్యాలయంలో చెల్లించి మాత్రమే తమ వాహనాన్ని ఉపయోగించాలి. పన్ను చెల్లించకుండా తిరుగుతున్న వాహనాల పై కేసులు నమోదు, సీజు చేసి సంబంధిత పన్ను రికవరీకి చర్యలు చేపడతామని తెలిపారు. కనుక సంబంధిత వాహనదారులు వెంటనే పన్ను చెల్లించాలని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం తెలిపారు.

## దేవస్థానం పాలకమండలి రాజీనామాలు

అనకాపల్లి, జూన్ 12, ప్రభాతవార్త



శ్రీ రమా సమేత సత్యన్నారాయణ స్వామి, శ్రీ సూర్యనారాయణ స్వామి అనకాపల్లి దేవస్థానం పాలకమండలి చైర్మన్, ధర్మకర్తలు తమ పదవులకు బుధవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని ఆలయ ఈవో కీర్తి ఆదినారాయణకి సమర్పించారు. కర్రి మహాలక్ష్మీనాయుడు (చైర్మన్), ఆలయ ధర్మకర్తలు పెంటకోట అప్పలనాయుడు, విజ్జపు వాసు ముకుంద, మారిశెట్టి శ్రీను, తాడి నాగలక్ష్మి, తగరంపూడి నర్సింగరావు, మావుడూరి విద్యాసాగర్ తదితరులు రాజీనామా చేశారు. అనంతరం ఆలయ సిబ్బందికి చిరుకానుకగా వస్త్రాలు పెట్టి స్వీట్స్ ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ధర్మకర్తల మండలి సేవలను ఆలయ సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అవంతి 57వ జన్మదిన వేడుకలు

### భీమిలి నియోజకవర్గం వైసీపీ పార్టీ కార్యాలయం

భీమునిపట్నం, జూన్ 12, ప్రభాతవార్త



భీమిలి వైసీపీ పార్టీ కార్యాలయంలో నిరంతర ప్రజా సేవకుడైన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు 57వ జన్మదిన వేడుకలు వైసీపీ పార్టీ శ్రేణులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా వైసీపీ శ్రేణులు కేకు కటింగ్ చేసి తమ ప్రియతమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అవంతి జన్మదినం సందర్భంగా విశాఖ జిల్లా మైనారిటీ అధ్యక్షులు ముస్తఫా ఆర్థిక సౌజన్యంతో ఎస్ఎఫ్ఎస్ అనాథ బాలలకు నిత్య అవసర సరుకులు బహుమతులు నాయకులు చేతులు మీదుగా అందించారు. రాజకీయంలో నైనా, క్రీడల్లో అయినా, వ్యాపారంలో అయినా, ఏ రంగంలో అయినా గెలుపు ఓటములు సహజం ఓటమి రాబోయే గెలుపుకి నాంది పడిలేచిన కెరటం లాంటి అవంతి జీవితం గెలుపైనా ఓటమైనా నాయకులు కార్యకర్తలు మేమంతా అవంతితోనే మా రాజకీయ పయనం ఆయనతోనే ఉంటాం అని ఆయనే మా నాయకుడని నాయకులు కార్యకర్తలు ముక్త కంఠంతో పలికారు. అనంతరం జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించారు.

## నిరుపేద గిరిజన కుటుంబానికి నీడగా నిలిచిన జమాల్ల్ ఖాన్

మోతుగూడెం, జూన్ 12, ప్రభాతవార్త



నిలువ నీడ సరిగా లేక చేతిలో చిల్లిగవ్వ లేక ముగ్గురు చిన్నారులతో కడు పేదరికంతో బ్రతుకు బండి ఈడుస్తున్న మురల్ల పరమేష్ పరిస్థితి ఒక దిన పత్రికలో కదనం వెలువడటంతో గురువారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమల్లా ఖాన్ స్పందించి తక్షణమే మోతుగూడెం వెళ్లి అల్లూరి వీధిలో ఉన్న మురాళ్ళ పరమేష్ నివాసానికి వెళ్లి కుటుంబాన్ని సందర్శించారు. కుటుంబ యజమాని పనులు లేక వలస కూలీ పనులు కోసం హైద్రాబాద్ వెళ్ళిపోయారు. కనీసం వారు ఉంటున్న గుడిసె కు భద్రత కరువైంది. పరిస్థితిని కళ్ళారా చూసిన జమాల్ ఖాన్ తక్షణమే రెండు వేల రూపాయల నగదు నిత్యావసర వస్తువులు బియ్యం, పప్పు ఉప్పులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన జే.కే.సి.టి ట్రస్ట్ ద్వారా ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్ రేకులు, ఇనుప పైపులు ఇటుకలు త్వరలో అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి టి.సి.చిన్నా, నల్లాశ్రీను, ట్రస్ట్ సభ్యులు ఎస్.కే.రియాజ్. ఎస్కే. ఇంతియాజ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం మహోత్సవం

యలమంచిలి, జూన్12, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో ఉన్నది అధికారుల ఆదేశాలు మేరకు ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. నాలుగోసారి నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వీక్షించిన ప్రజలు ఉన్నతాధికారులు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేస్తున్న సమయంలో



ఆనందోత్సవాలు వెల్లువిరిచారు. జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం కూడా తిలకించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జ్ కమిషనర్ ప్రభాకర్‌రావు డిఈ వీరయ్య ఎంపీడీవో, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, మెప్మా అధికారులు, సచివాలయ సిబ్బంది మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 136 మంది విద్యార్థులకు ఏకలవ్యలో ప్రవేశం

పాడేరు, జూన్12,ప్రభాతవార్త



ఐటిడిఏ పరిధిలోని ఏకలవ్య కళాశాలలో 136 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించామని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ స్పష్టం చేశారు. ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థుకు బుధవారం స్థానిక ఎపిఆర్ కళాశాలలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ 85 మంది బాలురకు, 51 మంది బాలికలకు ఏకలవ్య కళాశాలలో ప్రవేశాలకు కౌన్సిలింగ్ నిర్వహించి ఇంటర్మీడియట్ గ్రూపులలో ప్రవేశం కల్పించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ప్రిన్సిపాల్స్ ఎం.వి.రమణారావు, పి.ఎస్. ఎన్.మూర్తి, వై.పారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ భవనాన్ని విద్యుత్ దీపాలతో అలంకరణ

పాడేరు, జూన్12, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం భవనాన్ని పాడేరు ఐటిడిఏ భవనాన్ని విద్యుత్ దీపాలతో బుధవారం అలంకరించారు. దీంతో కలెక్టరేట్, ఐటిడిఏ సముదాయాలు కొత్త శోభ సంతరించుకుంది.

## మూతబడిన డ్రైనేజీ కాలువలు

డుంబ్రిగుడ రూరల్, జూన్ 12, ప్రభాతవార్త



మండల కేంద్రంలో డ్రైనేజీ కాలువలు మూతబడడంతో వర్షపు నీరు గ్రామంలో చొరబడడంతో ఆ ప్రాంతం గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల నుంచి మెయిన్ రోడ్డు వరకు డ్రైనేజీ ఉన్నప్పటికీ మధ్యలో డ్రైనేజీని మూసి వేయడంతో వర్షం వచ్చినప్పుడు వరద నీరు డ్రైనేజీ లేక గ్రామంలో ఇళ్లల్లో చొరబడుతుంది. దీంతో ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయితీ అధికారులకు అనేకసార్లు విన్నవించిన డ్రైనేజీ కాలువలు పూడిక తీతలను తీయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. రానున్న వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతామని వెంటనే పంచాయితీ అధికారులు స్పందించి ఊతబడిన డ్రైనేజీని శుభ్రపరిచి వరుసపు నీరునను డ్రైనేజీ కాలువలు మళ్లించాలని ఆ గ్రామ గిరిజనులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆ ప్రాంత గిరిజనులు హెచ్చరిస్తున్నారు.

## ఉన్నత చదువులతోనే సమాజం అభివృద్ధి

### సూపర్ 50 విద్యార్థులకు సన్మానం -గిరిపుత్రులకు నగదు బహుమతి : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు, జూన్12, ప్రభాతవార్త



ఉన్నత చదువులతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ స్పష్టం చేశారు. గిరిజన విద్యార్థులు గిరి శిఖరం అంత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఐటిడిఏ ఆధ్వర్యంలో చదువే వెలుగు సూపర్ 50లో ర్యాంకులు సాధించిన పది విద్యార్థులకు బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతులు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక బోధనను సద్వినియోగం చేసుకుని 50 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించడంతో నాకల నెర వేరిందని తనే స్వయంగా పది రాసి మంచి మార్కులు సాధించినంత అనుభూతి చెందానని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే పాడేరు ఐటిడిఏ పరిధిలోని విద్యార్థులు మంచి మార్కులను సాధించారని చెప్పారు. కష్టాలు ఉన్నాయని ఇక్కడితో వెనుతిరగకుండా ఇంటర్ డిగ్రీలో ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు. 25 ఏళ్ల వయస్సు వరకు కష్టపడి చదివితే 60 ఏళ్లు సుఖపడతారన్నారు. ప్రకృతి అన్నింటిని సిద్ధం చేస్తుందని చెప్పారు. ఉపాధ్యాయుల కృషి వలనే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని అన్నారు. సూపర్ 50ని కొనసాగిస్తామని చెప్పారు. గిరిజన విద్యార్థులకు తగిన విధంగా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. గుత్తులపుట్టు ఆశ్రమ పాఠశాలలో శిక్షణ పొంది బాలికలు 30 మందిలో 23 మంది బాలికలు, దిగు మోదాపుట్టు ఆశ్రమ పాఠశాలలో శిక్షణ పొందిన 20 మంది బాలురులో 13 మంది విశాఖపట్నం మారిక వలస కాలేజ్ ఆఫ్ ఎక్స్ లెన్సులో ఇంటర్మీడియట్‌లో చేరారని, మిగిలిన విద్యార్దులు పాలిటెక్నికల్ కళాశాలలో ప్రవేశం పొందారని చెప్పారు.

### విద్యార్థులకు నగదు బహుమతులు..

యాభై మంది విద్యార్థుల్లో పది పరీక్షల్లో 585 మార్కులు సాధించిన కిల్లో ధార మణికి రూ.20 వేలు, 566 మార్కు పొందిన తిరుపతికి రూ.15 వేలు, 561 మార్కులు సాధించిన టి. హరిలాల్ ప్రసాద్ కు రూ.10 వేలు నగదు బహుమతిని, మిగిలిన 47 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2,500లు చొప్పున నగదు బహుమతిని, మెమెంటోలను అందజేశారు. విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించడానికి కృషి చేసి ఉత్తమ విద్యను అందించిన ఉపాధ్యాయులను సాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఐ.కొండలరావు ఎటిడబ్ల్యూఓలు ఎల్.రజని, వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు టి.నాగేశ్వరరావు, జి.వి.వి.ప్రసాద్, ఎస్.సింహాచలం, ఆర్.ధర్మన్న, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్దుల తలిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరేళ్ల పాపపై అత్యాచారానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్

పాడేరు, జూన్12, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరులో మూడు రోజులుగా జరిగిన అతి పెద్ద గిరిజన జాతర శ్రీ మోద కొండమ్మ జాతరకు వచ్చిన ఒక కుటుంబం సోమవారం రాత్రి తల్లిదండ్రులతో నిద్రిస్తుండగా ఆరేళ్ల పాపపై గుర్తుతెలియని దుండగులు అత్యాచారానికి పాల్పడం అనేది చాలా దారుణమనీ గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బూడిదే మాధవరావు, మణుగూరు బాబి, బొయిని అనిల్, శేఖర్ పేర్కొన్నారు. ఈ సంఘటన బట్టి చూస్తే అధికారులు, పోలీసు శాఖ భద్రత సక్రమంగా లేకపోవడమే కారణంగా చెప్పవచ్చు అన్నారు. ఎనిమిది వందల మంది పోలీసు బలగాలను దించికట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని అధికారులు చెప్పినా గుర్తుతెలియని వ్యక్తులు ఈ అత్యాచారానికి పాల్పడ్డారనీ దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆలాగే ఒక సాటి ఆడపిల్లకి అత్యాచారం జరిగితే ఒక్క మహిళా సంఘాలు కూడా ఇంతవరకు స్పందించకపోవడం బాధాకరం జిఎస్‌యు నాయకులు అన్నారు. పాప ఆరోగ్యం విషమంగా ఉందని కేజీహెచ్‌కి తరలించడం జరిగిందనీ ఇప్పటివరకు ఈ ఘటనపై అధికారులు నుంచి గాని పోలీసుల నుంచి గాని ఎటువంటి స్పందన లేకపోవడంపై గిరిజన విద్యార్థి సంఘం నాయకులు ప్రశ్నిస్తున్నామన్నారు. ఆలాగే అధికారులు పాప ఆరోగ్య బాధ్యతలను అడిగి తెలుసుకొని మెరుగైన చికిత్స అందించే లాగా చర్యలు తీసుకోవాలని, వెంటనే దుండగులను పట్టుకొని శిక్షించాలని జిఎస్‌యు డిమాండ్ చేస్తున్నారు. అత్యాచారం జరిగినటువంటి పాపపై పూర్తి ఆరోగ్య బాధ్యతలు, తగినటువంటి న్యాయం చేసేలా అధికారులకు గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బూడిదే మాధవరావు, మణుగూరు బాబి, బొయిని అనిల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. దీన్ని బట్టి చూస్తే అధికారులు, పోలీసు వారు భద్రత సమగ్రంగా చూపడంలో విఫలం చెందరనేది అర్థమవుతుందని ఎనిమిది వందల మంది పోలీసు బలగాలను దించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని అధికారులు చెప్పుకున్న సరే గుర్తుతెలియని వ్యక్తులు ఈ అత్యాచారానికి పాల్పడ్డారు. ఆలాగే ఒక సాటి ఆడపిల్లకి అత్యాచారం జరిగితే ఒక్క మహిళా సంఘాలు కూడా ఇంతవరకు స్పందించకపోవడం బాధాకరం అన్నారు. పాప ఆరోగ్యం విషమంగా ఉందని కేజీహెచ్‌కి తరలించడం జరిగింది. ఇప్పటివరకు ఈ ఘటనపై అధికారులు నుంచి గాని పోలీసుల నుంచి గాని ఎటువంటి స్పందన లేకపోవడంపై గిరిజన విద్యార్థి సంఘం నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఆలాగే అధికారులు పాప ఆరోగ్య బాధ్యతలను అడిగితెలుసుకొని మెరుగైన చికిత్స అందించే లాగా చర్యలు తీసుకోవాలని, వెంటనే దుండగులను పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు, అత్యాచారం జరిగినటువంటి పాపపై పూర్తి ఆరోగ్య బాధ్యతలు, తగినటువంటి న్యాయం చేసేలా అధికారులకు గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బూడిదే మాధవరావు, మణుగూరు బాబి, బొయిని అనిల్, శేఖర్ తదితరుల పాల్గొన్నారు.

## ఐటిడిఏ పిఓకు ఘనంగా సత్కారం

పాడేరు, జూన్12, ప్రభాతవార్త



గిరిజన విద్యార్థులు 10 పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించడానికి సూపర్ హిట్ సృష్టికర్త ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్‌ను ప్రధానోపాధ్యాయులు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. బుధవారం ఐటీడీఏ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రాజెక్టర్ వి అభిషేక్, గిరిజన సంక్షేమ శాఖ డిడి హాయ్ కొండలరావు, పలువురు ఏటిడబ్ల్యులను ప్రధానోపాధ్యాయులు సత్కరించారు. గత ఏడాది అక్టోబర్ ఆరో తేదీన 117 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నుండి పాఠశాలకు ముగ్గురు చొప్పున ఎంపిక చేసి రాత పరీక్ష నిర్వహించి ఉత్తమ మార్కులు సాధించిన 50 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించి ఉత్తమ మార్కులు సాధించడానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ఇక మీదట సూపర్ 50నీ కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## గుడివాడలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు

### కూటమి ప్రమాణ స్వీకార సంబరాలు

పాడేరు, జూన్ 12, ప్రభాతవార్త



2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగు దేశం, కూటమి పార్టీ 164 స్థానాల్లో విజయవంతంగా గెలిచి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్ర బాబునాయుడు, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాడేరు మేజర్ పంచాయితీలో గుడివాడ, లోచలిపుట్టు గ్రామస్తుల సమక్షంలో ప్రమాణ స్వీకార సంబరాలు చేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బోండా సాంబకు రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు, మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి, సీనియర్ నాయకుల వర్తన పిన్నియ్య దొర, మాజీ ఎంపీపీ ముత్యాలమ్మ, బీసీ విభాగం కొణతాల ప్రశాంత్, రామకృష్ణ, వెంకట అప్పారావు, నాగు, గ్రామ మహిళలు, యువత పాల్గొన్నారు.

## జాతరలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు : జిల్లా కలెక్టర్ విజయ సునీత

పాడేరు, జూన్12, ప్రభాతవార్త



ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకు జరిగిన శ్రీ మొదకొండమ్మ అమ్మ వారి జాతరలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ధన్యవాదాలు తెలిపారు. అందరి సమిష్టి కృషితో అమ్మవారి జాతర నిర్విఘ్నంగా, ప్రశాంతంగా నిర్వహిం చామని అభినందించారు. జేసి భావన వసిష్ట్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రిరెడ్డి తమవంతు సహకా రం అందించారని ముఖ్యంగా సబ్ కలెక్టర్ ఉత్సవాలు మూడు రోజులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తం సేకరించారని కలెక్టర్ అభినందించారు. పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు ఆలయ ప్రాంగణం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో శక్తి వంచన లేకుండా కృషి చేశారని, పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రత కల్పించి ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలు కాపాడారని కొనియాడారు. అదేవిధంగా ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ బృందాలు ఉత్సాహంగా పని చేసి అమ్మవారి దర్శనం ప్రతి ఒక్కరికీ లభించేలా చర్యలు తీసుకున్నారని, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకునే విధంగా నిర్వహించారని, బ్రహ్మ కుమారీస్ పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా భక్తులకు సేవలు అందించా రని సంతోషాన్ని వ్యక్తపరిచారు. మీడియా ప్రతినిధులు ప్రతి అంశాన్ని కవర్ చేసి అందరి ప్రశంసలు పొందారని, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తుల మన్ననలు పొందారని అభినందించారు. జిల్లాలోని ప్రతి శాఖా వారికి అప్పగించిన విధులను అంకిత భావంతో నిర్వహించారని, ఆర్‌టిసి అధికారులు ప్రత్యేక బస్సులు నడిపి అత్యధికంగా భక్తులు అమ్మవారి గుడికి చేరుకోవడంలో సహకరించారని వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాని కలెక్టర్ విజయ సునీత ప్రకటించారు.

### పాడేరు ఘాట్‌లో ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు

## పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పరామర్శ

పాడేరు, జూన్12, ప్రభాతవార్త



పెదబయలు మోదకొండమ్మ ఉత్సవాలకు ఆత్యుతాపురం నుండి సౌండ్ సిస్టంతో వచ్చి తిరుగు ప్రయాణంలో 12వ మైలు ఘాటి వద్ద బోల్తా పడడం తో అక్కడికక్కడ ఇద్దరు మరణించగా చికిత్స పొందుతూ మరొకరు మరణించారు. పలువురికి తీవ్ర గాయాలు అవ్వడంతో పాడేరు జిల్లా హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు విషయం తెలుసుకున్న శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు హాస్పిటల్లో చేరుకుని గాయపడిన వారికి పరామర్శించారు. ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు వైద్యులతో మాట్లాడుతూ గాయాలైన వారికి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.

## ప్రమాద భాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించండి : జిల్లా కలెక్టర్ విజయ సునీత

పాడేరు, జూన్12, ప్రభాతవార్త



పాడేరు ఘాట్ రోడ్ 12వ మైలు రాయి వద్ద జరిగిన ఘోర రోడ్ ప్రమాదంలో బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని, అవసరమైతే కెజిహెచ్‌కు తరలించాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం పెదబయలు నుండి పాడేరు మీదుగా అచ్యుతాపురం వెళ్తున్న ఏపి31 డబ్ల్యు 7129 నంబరు గల ఐషర్ వాహనంలో 14 మంది ప్రయాణిస్తున్నారు. 12వ మైలు రాయి వద్ద జరిగిన రోడ్ ప్రమాదంలో వాహనం బోల్తా కొట్టడం వల్ల హరీష్, లక్ష్మణ్ అనే వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన వారిని పాడేరు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అచ్యుతాపురం కు చెందిన రాయి అశోక్ మృతి చెందారు. కాగా భీముని రవి (చాకలిపాలెం), సేనాపతి గణేష్ (సైకిల్ వాని పాలెం), కంకిపూడి పవన్ (సోమలింగపాలెం), విదర్భ మోహన్ (యలమంచిలి), చీమలపల్లికి చెందిన లంక సునీత (32), లంక సూర్య దీక్షిత, లంక శ్రీను (32), పి.భారతి (22), పూడి గ్రామానికి చెందిన గొర్లి రోహిత్ కుమార్ (20), అనకాపల్లికి చెందిన చందక రాజు, కొత్తపాలెంకి చెందిన అడారి నితిన్ తదితరులు పాడేరు జిల్లా కేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే కేంద్ర ఆసుపత్రికి చేరుకున్న కలెక్టర్ విజయ సునీత ప్రమాద ఘటన గూర్చి ఆరా తీశారు. భాదితులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. భాదితులను పరామర్శించటంతో పాటు ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. భాదిత కుటుంభాలకు సమాచారం అందించాలని, వారికి అవసరమైన రవాణా సదుపాయం కల్పించాలని రెవెన్యు అధికారులను ఆదేశించారు. మృతులకు వెంటనే పోస్ట్ మార్టం నిర్వహించిన కుటుంభ సభ్యులకు అందించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ బి.పద్మావతి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.హేమలత, డిసిహెచ్ఎస్ డా.కృష్ణారావు, టిబి కంట్రోల్ అధికారి డా.విశ్వేశ్వర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారంతో ఎన్డీఏ కూటమి నాయకుల సంబరాలు

### మేలైన పాలన అందించడమే కూటమి లక్ష్యం : కూటమి నాయకులు

గూడెంకొత్తవీధి, జూన్ 12, ప్రభాతవార్త



మేలైన పాలన ప్రజలకు అందించడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని జీకేవీధి మండల కూటమి నాయకులు అన్నారు. బుధవారం జీకేవీధిలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ కొర్ర బలరాం ఆధ్వర్యంలో నాలుగోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నారా చంద్రబాబు నాయుడుకి అలాగే రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న కూటమి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వనాసనం చేసిన జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపడంలో కూటమి విజయం సాధించిందని వైకాపా అరాచకాలను గమనించిన ప్రజలు ఓటు రూపంలో వైకాపా పార్టీకి ఓటమి పాలు చేశారన్నారు. నారా చంద్రబాబు నాయుడు సారాధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని కార్యకర్తలు పడిన కష్టానికి ఫలితం దక్కిందన్నారు. గిరిజన ప్రాంతంలో జీవో నెంబర్.3 రద్దయి గిరిజన ప్రాంత అభివృద్ధి మూలన పడిందని నూతన కూటమి ప్రభుత్వం గిరిజనుల పక్షాన నిలబడి గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. అభివృద్ధితో వెనకబడిన మండలాన్ని తమ హయాంలో అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. నియోజకవర్గ ఇన్చార్జిలను మండల ఇన్చార్జిలను నియమించు అంశాలను చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి మండల ప్రెసిడెంట్ వనపల జోగిరాజు, కొయ్యం బాలరాజు, ఎంపీటీసీ రీమల రాజేశ్వరి, జిల్లా నాయకులు బోండ్ల చిరంజీవి, ముక్కలి మహేష్, కాకూరి శేఖర్, మత్స్యరాస రామ్ కిరణ్, లక్కే రాము, మొట్టడం లక్ష్మణ్, బత్తుల సిద్ధార్థ మార్క్, గడుతూరి పరమేశ్వరరావు, పొత్తూరి శ్రీరాములు, పాండురాజు, పంపు నూకరాజు, పోతురాజు రాంబాబు, మొట్టడం రాజు బాబు, వండలం బాలయ్య, అంపురంగి దుర్గా గంగరాజు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామిడి చెట్టు నుంచి పడి గిరిజన యువకుడు మృతి

గూడెంకొత్తవీధి, జూన్ 12 ప్రభాతవార్త



మండలంలో గూడెం కొత్త పాకాలు గ్రామానికి చెందిన గెమ్మెలి బొంజి బాబు(28) అనే గిరిజన యువకుడు మామిడి చెట్టు నుంచి పడి మృతి చెందాడు. స్థానికులు అందించిన సమాచారం మేరకు పాత వీధి గ్రామంలో మామిడి పళ్ళను సేకరించినందుకు చెట్టు ఎక్కడని కాలుజారి క్రిందపడి స్పృహ కోల్పోవడంతో గమనించిన స్థానికులు పరుగున వెళ్లారు అప్పటికే యువకుడు ప్రాణాలు విడవడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## పెన్షన్ల పంపిణీ అంశాలపై కార్యదర్శులతో సమీక్ష

### అన్ని పంచాయితీలలో శానిటైజేషన్ తప్పనిసరి : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి, జూన్ 12, ప్రభాతవార్త



మండలంలో అన్ని పంచాయితీలలో శానిటైజేషన్ తప్పనిసరిగా చేయించాలని ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. లబ్ధిదారుల ఖాతలలో పెన్షన్ జమ అంశాలపై చర్చించారు. ఆధార్ కార్డులో లబ్ధిదారుల ఖాతలలో వేరువేరుగా పేర్లు నమోదు కావడంతో పెన్షన్ తీసుకోవడంలో కొంతమంది లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని సంబంధిత అధికారుల నివేదిక ఆధారంగా సమస్య పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ సంబంధిత భవనాల నిర్మాణ పనులను ప్రారంభించాలని ఇతర సంబంధిత అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో అన్ని పంచాయితీల కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



సిఎంగా చంద్రబాబు నాయుడు బుధవారం అమరావతిలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గణబాబు, వంశీకృష్ణ, ఎంపి శ్రీభరత్. -విశాఖపట్నం , ప్రభాతవార్త

## కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు



8లో







ఉండవల్లిలోని తన నివాసంలో సిఎం చంద్రబాబు నాయుడు మంత్రులతో సమావేశమయ్యారు. ఇందులో మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ భవిష్యత్ ప్రణాళిక, ప్రభుత్వ విధివిధానాలపై చర్చించారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని వారికి సూచించారు.
- నక్కపల్లి, ప్రభాతవార్త

వార్త 8లో

# వంగలపూడి అనిత అనే నేను...

- రాష్ట్ర మంత్రిగా అమరావతిలో ప్రమాణ స్వీకారం - అత్యంత పిన్న వయస్కురాలిగా రికార్డు - పాయకరావుపేట నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నిక

నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రిగా వంగలపూడి అనిత బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ, చిరంజీవి, రజనీకాంత్, వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు, కేంద్ర మంత్రులు, తదితర ప్రముఖులు హాజరయ్యారు. అనిత వంగలపూడి అనే నేను అని మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంలో 62 సం.లుగా ఈ ప్రాంతానికి ఎటువంటి పదవులకు నోచుకోకపోవడంతో పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల చిరకాల కోరికను అనిత మ్మతో సాధ్యమైందని భావించి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సంబరాలు మొదలయ్యాయి. ఆయా నియోజకవర్గ మండల ప్రధాన జంక్షన్లో వద్ద ప్రమాణ స్వీకరాం చేస్తున్న సమయంలో పెద్ద ఎత్తున బాణా సంచాలు రోడ్లపై కార్యకర్తలు కేరింతలు కొడుతూ సంబరాలు జరుపుకున్నారు. నా జీవితంలో ఈ రోజు జరిగిన ప్రతి ఘడియ, ప్రతి నిమిషం ప్రతి సెకండ్ మరిచిపోలేనని అనిత అన్నారు. అనితమ్మ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, పురంధేశ్వరితో పాటు ప్రధాని మోదీకి నమస్కరిస్తూ మంత్రులం దరితోపాటు గ్రూప్ ఫోటోలో పాల్గొన్నారు.



## ఘనంగా ముత్తంశెట్టి జన్మదిన వేడుకలు



6లో

## ఐ లవ్ కైలాసగిరి పేరుతో ..
## వ్యూ పాయింట్ ప్రారంభం

- పర్యాటకుల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకొచ్చిన కలెక్టర్ మల్లిఖార్జున




8లో



శ్రీవరహలక్ష్మీనృసింహస్వామివారి నిత్యకల్యాణాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన ,పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ ,నూతనయజ్ఞోపవీత సమర్పణ ,జీలకర్ర, బెల్లం ,మాంగళ్య ధారణ,తలంబ్రాలు ప్రక్రియను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనం ,శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.
- సింహాచలం , ప్రభాతవార్త

## విప్‌గా కొణతాల , పంచకర్ల

- జనసేన పార్టీకి సముచిత స్థానం

8లో

ఐ లవ్ కైలాసగిరి వ్యూ పాయింట్ ప్రారంభంపై..

## కూటమి నేతల ఆగ్రహం

- సమాచారం ఇవ్వకుండా కలెక్టర్ ఎలా చేస్తారని ప్రశ్న

8లో

## అయ్యన్నకు టిడిపి రాష్ట్ర అధ్యక్ష పదవి?



8లో

- క్యాబినెట్‌లో అందుకే మొండిచెయ్యి..
సీనియర్లకు కూడా రిక్తహస్తం
- నైరాశ్యంలో కార్యకర్తలు, అభిమానులు

పాడేరు అమ్మవారి జాతరలో...

## దొంగల హల్‌చల్

సెల్‌ఫోన్లు, నగదు పర్సులు, బ్యాగులు చోరీ... లబోదిబోమంటున్న బాధితులు



8లో

## బ్రేకులు ఫెయిలై.. ప్రైవేట్ వ్యాన్ బోల్తా

- పాడేరు ఘాట్ 12వ మైలు రాయి వద్ద ప్రమాదం
- అక్కడికక్కడే ఇద్దరు దుర్మరణం ... ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి







8లో

## ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించండి



6లో

- పాడేరు జిల్లా ఆస్పత్రిలో బాధితులను పరామర్శించిన అల్లూరి కలెక్టర్ విజయసునీత
- అవసరమైతే కెజిహెచ్‌కు తరలించండి

## వీళ్లపై వేటు తప్పదా ?



8లో

- అధికారులుగా చెలాయించిన పెత్తనానికి బ్రేక్ తప్పదా ?
- ఏ ఎండకు ఆ గొడుగు పట్టే అధికారులకు మంగళం తప్పదా ?
- అవును తప్పదనే అంటున్న టిడిపి వర్గాలు

## ఐ లవ్ కైలాసగిరి పేరుతో వ్యూ పాయింట్ ప్రారంభం

విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త

పర్యాటకులను మరింత విశేషంగా ఆకట్టుకునేలా ఆధునిక హంగులతో కైలాసగిరిపై ఐ లవ్ కైలాసగగిరి పేరుతో వ్యూ పాయింట్ను నిర్మించారు. పెద్దపెద్ద అక్షరాలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో వెలుగులు వచ్చేలా విద్యుత్ దీపాలను కూడా అమర్చారు ఇప్పటికే నగరంలో పలు చోట్ల ఉన్న ఐ లవ్ వైజాగ్ బోర్డులు మాదిరగానే నూతనంగా కైలాసగిరిపై ఐ లవ్ వైలాసగిరి పేరుతో ప్రత్యేక వ్యూపాయింట్ను నిర్మించగా జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున బుధవారం ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. స్థానిక వీఎంఆర్డీఏ అధికారంలతో కలిసి వ్యూ పాయింట్ను సందర్శించిన ఆయన అక్కడ కాసేపు గడిపారు. అధికారుందరితో కలిసి బృంద చిత్రం దిగారు పర్యాటకులను ఈ వ్యూ పాయింట్ నిర్మించగానే జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. మల్లికార్జున బుధవారం ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు స్థానిక వీఎంఆర్డీఏ అధికారులతో కలిసి వ్యూ పాయింట్ను సందర్శించిన ఆయన అక్కడ కాసేపు గడిపారు. అధికారులందరితో కలిసి బృంద చిత్రం దిగారు. పర్యాటకులను ఈ వ్యూపాంట్ను సందర్శించిన ఆయన అక్కడ కాసేపు గడిపారు అధికారులందరితో కలిసి బృంద చిత్రం దిగారు. పర్యాటకులను ఈవ్యూ ప్యాయింట్ విశేషంగా ఆకుట్టుకుంటుందని సెల్ఫీ పాయింట్గా నిలుస్తుందని ప్రత్యేకతను చాటుకోనుందని కలెక్టర్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

## కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు

విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో 83రోజులకు గాను (మార్చి 21 నుంచి ఈనెల 12 వరకు) హుండీలో వచ్చిన నగదు, బంగారం, వెండి కానుకలను బుధవారం లెక్కించారు. ఇందులో నగదు 59,16,692/, బంగారం 131గ్రాముల 500 మీల్లిగ్రాములు, వెండి 3 గ్రాములు, ఫారన్ కరెన్సీ యూనైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 20 డాలర్లు, యూనైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా హెచ్ ఐ 0570649బి 1డాలరు, యుఏఈ 5ధ్రిరామ్ ్స కెనడా 5 డాలర్లు, సింగపూర్ 4జెకె482876 10డాలర్లు, సింగపూర్ 68ఎం728802 10డాలర్లు, సింగపూర్ 2ఇ7061612 10 డాలర్లు, 6టీవీ 219490 2 డాలర్లు, మలేషియా డిపి3162034 1 రింగ్జిట్, మలేషియా డిపి9948859 1 రింగ్జిట్, మలేషియా సియు1165882 1 రింగ్జిట్, వియత్నాం జిఎన్5868536 1000, వియత్నాం ఓల్ఐ 830141 5000 ఉన్నాయి. కార్యనిర్వహణాధికారి పి.శ్రీనివాసులరెడ్డి, డివిఎస్ సురేష్బాబు కార్యనిర్వహణాధికారి , ఎర్నిమామాంబ అమ్మవారి దేవస్థానం ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వి. రాంబాబు, కె తిరుమలేశ్వరరావు, ఏవీఎస్ లక్ష్మణమూర్తి, మేనేజర్ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, వన్టౌన్ పోలీస్ సిబ్బంది, హరిసేవ గోపాలపట్నం సభ్యులు, దేవస్థాన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బ్రేకులు ఫెయిలై.. ప్రైవేట్ వ్యాన్ బోల్తా

పాడేరు,జూన్12,ప్రభాతవార్త:

పెదబయలు శ్రీ మోదకొండమ్మవారి జాతర మహోత్సవాల్లో లైటింగ్ సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసి ఉత్సవాలు అనంతరం బుధవారం అనకాపల్లి జిల్లా అత్యుతాపురం సౌండ్ సిస్టమ్ సామాన్లుతో ఐసర్ ఎపి 31 టి.డబ్ల్యు7129 నెంబర్ గల వ్యాన్ తిరిగి వెళుతున్న సమయంలో పాడేరు ఘాట్ 12వ మైలురాయి వద్ద వ్యాన్ బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపుతప్పి బోల్తాపడింది.అయితే వ్యాన్ రోడ్డుపై బోల్తాపడిని వ్యాన్లో ఉన్న అత్యుతాపురంకు చెందిన 11 మంది లోయలోకి చెల్లాచెదురుగా పడిపోయారు.ఈ ప్రమాదం లో అక్కడికక్కడే ఇద్దరు దుర్మరణం చెందగా మరోక వ్యక్తి పాడేరు జిల్లా ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందారు.ఘాట్ రోడ్డు వ్యాన్ ప్రమాదంతో అత్యుతాపురంకు చెందిన వల్ల హరీష్,లక్ష్మణ్ అనే వ్యక్తులు ప్రమాద ప్రదేశంలోనే దుర్మరణం చెందగా రాయి అశోక్ పాడేరు జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయాలు పాలయిన క్షతగాత్రులను మరో 14 మందిని పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్సలు నిర్వంచారు.మెరుగైన వైద్యం నిమిత్తం క్షతగాత్రులను విశాఖ కెజిహెచ్కు తరలిస్తున్నారు.ప్రమాదంలో గాయపడిన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.సేనాపతి గణేష్, కంకిపూడి పవన్,భీమును రవి,కిదర్ల మోహన్,ఆడారి నితిన్,పెయ్యలభారతి,లంక సూర్యధోఇత(4)లంక శ్రీను,చందకరాజు,గొర్లిరోహిత్ కుమార్ ఉన్నారు. ఈ ప్రమాదంపై పాడేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ప్రమాద సంఘటనా ప్రదేశానికి పాడేరు పోలీస్ ఇన్స్పెక్టర్ నవీన్కుమార్,ఎస్ఐ లక్ష్మణ రావు పోలీస్ సిబ్బందితో వెళ్లి సహాయక సర్యలు చేపట్టి మృతదేహాలను పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## పాడేరు అమ్మవారి జాతరలో దొంగల హల్చల్

పాడేరు,జూన్12,ప్రభాతవార్త:

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఆది,సోమ,మంగళవారాల్లో అత్యంత వైభవంగా జరిగాయి.ఈ జాతరకు వివిద ప్రాంతాల నుంచి లక్షలాది భక్త జనం పాడేరు జాతరకు తరలివచ్చి అమ్మవారి దర్శించుకున్నారు.అయితే ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే అతిపెద్ద జాతరగా ఖ్యాతి ఉన్న పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి జాతరకు మైదాన ప్రాంతాల నుంచి దొంగలు చొరబడ్డారని తెఉస్తోంది.ఈ దొంగలు బ్యాచ్లు వారిగా విడిపోయి దొంగతనాలకు తెగబడ్డారు.పాడేరు శ్రీ మోదకొండమ అమ్మవారిని దర్శించుకోవడానికి ఆలయానికి వచ్చిన భక్తుల విలువైన సెల్ఫోన్లు దొంగలు అపహరించుకుపోయారు. అమ్మవారి ఆలయం వద్దే సుమారు పది విలువైన సెల్ ఫోన్లు దొంగలు అపహరించుకుపోయారు.అలాగే పాడేరు మెయిన్ రోడ్డు,అంబేద్కర్ జంక్షన్,సినిమా హాలు జంక్షన్,కాంప్లెక్సు వద్ద పాడేరు జూనియర్ కాలేజీ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన జెయింట్ వీలు ఎగ్జిబిషన్ వద్ద దొంగలు సెల్ ఫోన్లు,మహిళల హ్యాండీ బ్యాగుల్లో ఉన్న నగదు,సెల్ ఫోన్లను సైతం అపహరించుకుపోయారు.అంతేకాకుండా సెల్ ఫోన్ మాట్లాడుతుండగా అలాగే సెల్ ఫోన్ చేతిలో పట్టుకుని వెళతున్న వ్యక్తుల వద్ద నుంచి లాక్కొని దొంగలు లాక్కొని వెళ్లిపోయారంటూ బాధితులు లబోదిబో మంటున్నారు.పాడేరు అమ్మవారి జాతరలో ఎన్నడూ లేని విధంగా దొంగలు చొరబడి సెల్ఫోన్లు,నగదు పర్సులు చోరీకి పాల్పడి హల్ చల్ చేసారు.పాడేరు పట్టణంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉన్నా దొంగలు ఛాకచక్యంగా చోరీలకు పాల్పడ్డారు. జాతరలో చొరబడిన దొంగలను పట్టుకునే ప్రయత్నంలో పోలీస్ శాఖ గాలింపు చర్యలు చేపట్టారు.

## ఘనంగా సంపత్ వినాయక 6వ వార్షికోత్సవం

నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త



నక్కపల్లి మండల కేంద్రం వెంకట్ నగర్ కాలనీలో సంపత్ వినాయక ఆలయ 6వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా పురోహితులు భగవాన్, తేజ, పండు ఆధ్వర్యంలో అభిషేకములు, లక్ష్మి గణపతి హోమం, పూర్ణాహుతి, నీరాజన మంత్ర పుష్పములతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పట్నంతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్దఎత్తున ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. పట్నానికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం 3000 వేల మంది భక్తులకు భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. సంపత్ వినాయక స్వామి వారి దర్శనంకు నక్కపల్లి పరిసర ప్రాంత గ్రామల నుండి వేలాదిగా తరలి వచ్చారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## అనితమ్మకు అభినందనలు వెల్లువ..

నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త



రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పాయకరావుపేట శాసనసభ్యులు వంగలపూడి అనితకు పార్టీ శ్రేణులు నుంచి పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు. విజయవాడలోని ఆమె కలిసిన వారిలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, వినోద్ రాజు, అమలకంటి అబద్దం, గుర్రం రామకృష్ణ, కల్లేపల్లి ప్రసాదరాజు (బాబ్జి రాజు), కర్రీ వెంకట సత్యనారాయణ, గింజల లక్ష్మణరావు, నవీన్ రాజు, దార్ల కృష్ణ, కొప్పిశెట్టి బుజ్జి, చించలపు పద్మ, గోసాల శ్రీకాంత్, తాతారావు, వైదొలసు వెంకటరమణ, కక్కిరాల సురేష్, చింతకాయల రాంబాబు, ఇందుకూరి రవిరాజు, సుధారాజు, విజయబాబు, మీగడ సత్యనారాయణమూర్తితో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## అనితమ్మకు మంత్రి పదమి గ్రామాల్లో సందడి

నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త



సుమారు 60సంవత్సరాల రాజకీయ చరిత్రలో పాయకరావుపేట నియోజకవర్గం కీలకమైన మంత్రి పదవి వంగలపూడి అనితమ్మ వల్లే సాధ్యమైందని భావించిన టీడీపీ శ్రేణులు పాయకరావుపేట నియోజకవర్గం నలుమూలల పెద్ద ఎత్తున సంబరాల్లో మునిగితేలారు. పాయకరావుపేట నియోజకవర్గంలో వివిధ మండలాలతో పాటు నక్కపల్లి పట్నంలోని కాంప్లెక్స్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో పట్టణ అధ్యక్షులు లోవరాజు ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. మండలంలోని వేంపాడు గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి దివంగత నేత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పార్టీ నాయకులు అయినంపూడి అప్పలరాజు, కల్లేపల్లి సుబ్బరాజు, జంబో రాజు, పళ్ళ రాంబాబు, కల్లేపల్లి వెంకటపతి రాజు, నాగరాజు, బుజ్జి, కల్లేపల్లి వరహాల రాజు, రవిరాజు, శ్రీను రాజు, పూలమాలవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు నున్న కాశీ విశ్వనాథ్, కొప్పిశెట్టి వీరబాబు, మీసాల ఉమామహేశ్వర రావు, చిన్న పచ్చిపులుసు, నాగేశ్వరావు నానాజీ, పెద్దిరెడ్డి రమేష్ ,అడ్డూరు భూషణం, సక్రు సత్తిబాబు, అల్లాడ సన్యాసిరావు, రాము, కోసూరు నాని, అజీమ్ ,నల్లల నరేష్, జన సేన పార్టీ కార్యాలయం వద్ద కురందాసు అప్పలరాజు, చంద్రరావు, పాము గణేష్ తదితరులు బాణాసంచా పేల్చి సంబరాలు చేశారు.

## అనితతో సాధ్యమైన పేట ప్రజల కోరిక..

### అనిత రికార్డ్.. కష్టానికి తగ్గట్టు ప్రతిఫలం... రాష్ట్ర మంత్రిగా అనిత ప్రమాణస్వీకారం..



నక్కపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల 62సంవత్సరాల కోరికను అనితమ్మ తోనే సాధ్యమైందని ఇన్నాళ్లకు మా కోరిక తీరిందని పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు ఆనందానికి హద్దులు లేవు. 1969 సంవత్సరంలో పాయకరావుపేట నియోజక వర్గంగా నామకరణ జరిగిన తర్వాత అప్పటినుంచి 1983 టిడిపి ఆవిర్భావం మొదలుకొని ఈనాటి వరకు మధ్యలో కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ పాయకరావు పేట నియోజకవర్గానికి మంత్రివర్గంలో చోటు దక్కిన సందర్భాలు దాఖలాలు లేవు. ఉమ్మడి విశాఖ జిల్లాలో వెనుకబడిన పాయకరావుపేట నియోజకవర్గం ఎప్పుడు వెనుక పడుతూనే ఉండేది తప్ప పాయక రావుపేట నియోజకవర్గం ఉన్నతమైన స్థాయి రాష్ట్ర ప్రభుత్వం ఏనాడు కల్పించిన సందర్భాలు ఏ ప్రభుత్వంలోని లేవు ..!1983లో చిన్న వయసులో రాజకీయాలకు అడుగుపెట్టిన మాజీ ఎమ్మెల్యే గంటలు సుమన మొదలుకొని మాజీ ఎమ్మెల్యే దివంగత కాకర నూకరాజు మూడు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా పనిచేశారు. అనంతరం 1999లో చెంగల వెంకట్రావు రాజకీయాల్లో అడుగుపెట్టి రెండుసార్లు ఎమ్మెల్యే గా పనిచేశారు. తరువాత కాంగ్రెస్ పార్టీ నుంచి గొల్ల బాబురావు ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడం రాష్ట్ర పరిస్థితులు రీత్యా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించడం గొల్ల బాబు రావు రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో ఎన్నిక అవడం 2019 ఎన్నికల్లో మూడోసారి ఎమ్మెల్యేగా పాయకరావుపేట నుంచి గెలుపొందడం ఇలా కొనసాగుతూనే వచ్చిందే తప్ప ఏనాడు కూడా మంత్రి పదవి దక్కిన సందర్భాలు రాలేదు. అప్పట్లో మంత్రివర్గ విస్తరణలో అనితమ్మకు చోటు దక్కుతుందని ఆశించి నప్పటికీ సాధ్యం కాలేదు.! 2022లో బాబురావుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవి దక్కుతుం దని పెద్ద ఎత్తున చర్చ జరిగినప్పటికీ అది జరగలేదు. ఈ విధంగా పాయకరావుపేటకు ఎన్ని సంవత్స రాలు మంత్రి పదవి దక్కకపోవడం పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు నిరాశకు గురవుతూ వచ్చారు. చిన్న వయసులో రాజకీయాలకు అడుగుపెట్టి టిడిపిని అంటిపెట్టుకొని అనేకమైన కష్టాలు ఎదు ర్కొని రాష్ట్రంలోనే కాకుండా టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దగ్గర కష్ట పడడంలో అనితమ్మ ఒక్కరిని పేరు సంపాదించి ముందడుగు వేసిన అనితమ్మ ఈనాడు మంత్రివర్గంలో చోటు దక్కడం పాయకరావుపేట ప్రజల్లో చెప్పలేనంత ఆనందం.. ఒక్క అనితమ్మకు మంత్రి పదవి కాదు పాయకరావుపేట నియోజకవర్గ చరిత్రలో ఊహించిన మెజారిటీ విషయంలో కూడా ఆమె రికా ర్డులను పదిలం చేసుకుంది..! ఒక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా, టీడీపీ పొలిటి బ్యూరో సభ్యురాలుగా వంగలపూడి అనిత రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసే విషయంలోనే కాకుండా ఏ ప్రాంతంలో ఏ మూలన ఏ సంఘటన ఎదురైనా అక్కడ నేనున్నానంటూ నిలబడి ధైర్యంగా పోరాడిన అనిత కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని, పాయకరావుపేట ప్రజలు ఆనం దం వ్యక్తం చేస్తూ అంటున్నారు. ఇదే కాకుండా అనితమ్మకు మంత్రివర్గంలో చోటు దక్కడం, ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అతిరథ మహా రధులు సమక్షంలో చేయడం మరింత ఆనందాన్ని నింపింది. అనితమ్మతోనే పాయకరావుపేట అభివృద్ధి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. 62సం.ల కోరికను అనితమ్మతో సాధ్యమైందని ఎంతో మంది మేధావులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా ఒక భాగం అయితే ఉమ్మడి విశాఖ జిల్లాకు వంగల పూడి అనితమే ఒక్కరే మంత్రి కావడం మరింత చర్చి నియాంశమైంది అతిరథ మహా రధులు ఉన్న ఈ జిల్లాలో అనితమ్మకు ఇటువంటి గౌరవం దక్కడం మరో రికార్డ్ అని పలువురు భావిస్తు న్నారు. అటు వంటి అనితమ్మకు టీచర్గా అడుగులేసిన ఆమెకు ఏ విధమైన శాఖ కేటేస్తారో టీచర్ కనుక విద్యాశాఖ లేక సాంఘిక సంక్షేమ శాఖ అనేది చర్చి జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ ఏ శాఖలో బాధ్యతలు ఇచ్చిన ఆ శాఖను గౌరవప్రదంగా నడిపించే సత్తా అనిత ముకుందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


అనితరసాధ్యురాలు "అనిత"

## ఆరోగ్యపరంగా జాగ్రత్తలు పాటించడం శ్రేయస్కరం

### హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు టి.మల్లేష్



నర్సీపట్నం, జూన్ 12, ప్రభాతవార్త

జూన్, జులై నెలల్లో ఆరోగ్యపరంగా జాగ్రత్తలు పాటించడం శ్రేయస్కరమని హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు టీ.మల్లేష్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏజెన్సీలో ఆరోగ్యపరంగా ఈ నెలల్లో చాలా కీలకమన్నారు. కావున ఆరోగ్యపరంగా ప్రతీ ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చాలా మంది సీరియస్ కండీషన్లో నర్సీపట్నం హాస్పిటల్స్కు వచ్చి హెల్ప్ అడుగుతున్నారన్నారు. మన గ్రామాల్లో పరిసరాలు, ఆరోగ్యం చూసుకోవాల్సిన బాధ్యత మన చేతుల్లోనే ఉందన్నారు. కావున ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. రోజూ గోరువెచ్చని నీళ్లు తాగడం, దోమ తెరలు వాడటం మరవరాదన్నారు. చదువుకున్న యువత గ్రామ ప్రజలకు ఆరోగ్య విషయంలో అవగాహన పరిచి మన గ్రామాన్ని మనమే ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. బ్లడ్ విషయంలో హాస్పిటల్ వైద్య విషయంలో అత్యవసర పరిస్థితుల్లో హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులకు సంప్రదించాలని, మేము మీకు అండగా ఉండి మా వంతు సహాయం అందిస్తామని మల్లేష్ అన్నారు.

## సమాచార హక్కు చట్టం అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక

నర్సీపట్నం, జూన్ 12, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సమాచార హక్కు చట్టం-2005 నూతన అధ్యక్ష, కార్యదర్శులు ఎంపిక కార్యక్రమం జరిగింది. ఇందులో అధ్యక్షులుగా విశ్రాంత మండల విద్యాశాఖాధికారి ఎ.రమణయ్య, కార్యదర్శిగా విశ్రాంత ఈవో బి.గౌరినాయుడు ఎంపికయ్యారు. ఈ మేరకు వీరిని పలువురు అభినందనలు తెలిపారు.

## అర్హత సాధించిన విద్యార్థుల వివరాలు నోటీసు బోర్డులు పొందుపర్చాం



నర్సీపట్నం, జూన్ 12, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం వేములపూడి ఏపీ మోడల్ స్కూల్ నందు 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష నందు ఉత్తీర్ణులై అడ్మిషన్ పొందుటకు అర్హత సాధించిన వారి వివరాలు పాఠశాల నోటీసు బోర్డులో పొందుపర్చామని ప్రిన్సిపాల్ సంధ్య తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులు సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయించుకొని అడ్మిషన్ పొందుటకు పాఠశాలకు ఈ నెల 13 నుండి రావాలన్నారు. అదే విధంగా 7, 8, 9వ తరగతులు మిగులు సీట్ల భర్తీ నిమిత్తం ఆసక్తి గలవారు నేరుగా పాఠశాలకు వచ్చి పేరు నమోదు చేయించుకోవాలని తెలిపారు.

## పద్మనాభంలో ఘనంగా అవంతి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

భీమునిపట్నం, జూన్ 12, ప్రభాతవార్త



మాజీ మంత్రివర్యులు అవంతి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు పద్మనాభంలో ఉన్న వైసీపీ పార్టీ కార్యాలయంలో పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి ముందుగా అవంతి శ్రీనివాసకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ని కట్ చేసిరి పద్మనాభ మండలంలో అవంతి శ్రీనివాసరావు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను పలువురు నాయకులు కొనియాడారు కేక్ను ప్రతి కార్యకర్తకు నాయకులకు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎస్ గిరిబాబు గంధవరం సర్పంచ్ జి.మురళి రాజు పద్మనాభం సర్పంచ్ టీ.పద్దు న్యాయవాది ఈర్ల ఈశ్వరరావు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పించాలి

### భీమిలి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డా.మోహన్ కుమార్



భీమునిపట్నం, జూన్ 12, ప్రభాతవార్త

రాష్ట్రంలో పలు జిల్లాల మండలాల్లో మారుమూల ప్రాంతాల నుండి నిరంతరం సమాచారాన్ని ప్రజలకు అందించే జర్నలిస్టుల జీవితాలకు భరోసా కల్పించే లక్ష్యంగా రూ.25 లక్షలు బీమా సౌకర్యాన్ని కల్పించాలని భీమిలి డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డా.మోహన్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాకులు దూరని కారడివి చీమలు దూరని చిట్ట అడవులలో సైతం ఎండనక వాననక చలి అనకపోదో సాధించాలని ప్రజలకు సేవ చేయాలని గొప్ప వుద్దేశ్యంతో కడుపు చేత పట్టుకొని డిగ్రీలు పూర్తి చేసి ఉద్యోగాలు రాక ఏజ్ బార్ అయ్యి సంసారం అనే సాగరాన్ని నిరంతరం ఈదుతూ ముందుకు వెళుతున్న జర్నలిస్టులకు ఏ సమయంలో ఎటు నుంచి ప్రమాదం వాటిల్లుతుందో తెలియని పరిస్థితి అధిగమించేందుకు ప్రభుత్వం బీమా సౌకర్యాన్ని కల్పిస్తే వారి కుటుంబానికి కొండంత అండగా ఉంటుందని వినమ్రతతో తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారోత్సవంలో గాజువాక బీజేపీ జనసేన నాయకులు

గాజువాక, జూన్ 12,ప్రభాతవార్త



విజయవాడ కేశరపల్లి ఐటి మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాలుగవ సారి ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. గాజువాక నుండి బిజెపి జనసేవ నాయకులు కరణంరెడ్డి నరసింగరావు, కోన తాతారావు, కార్పొరేటర్ దల్లి గోవింద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ పండగ వాతావరణంలో కార్యకర్తల మధ్య జరిగిన సిఎంగా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సియంగా పవన్ కళ్యాణ్ తదితర మంత్రులు ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా దేశ ప్రధాని మోది హోంమంత్రి అమిత్ షా, మెగాస్టార్ చిరంజీవి, రజనీకాంత్, హీరో రామ్ చరన్ తేజ, కేంద్ర మంత్రులు జెపి నడ్డా, బండి సంజయ్, కింజరపు రామ్మోహన్ నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎన్.వి రమణ, హీరో బాలకృష్ణ వంటి హేమాహేమీలు పాల్గొన్నారని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్.డిఏ కూటమి అధికారంలోకి వచ్చింది కాబట్టి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిచెందుదని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు, కిలాని ముసలయ్య, నాగేశ్వరరావు, రాజశేఖర్ పాల్గొన్నారు.

## పద్మనాభం మండల వ్యవసాయ కార్యాలయంలో భీమిలి వ్యవసాయ సంచాలకులు సమీక్ష సమావేశం



భీమునిపట్నం, జూన్ 12, ప్రభాతవార్త

భీమిలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.విజయ ప్రసాద్ పద్మనాభ మండలంలో ఉన్న వ్యవసాయ కార్యాలయంలో మండలంలో ఉన్న 16 రైతు భరోసా కేంద్రాలలో పనిచేస్తున్న విఏఏలతో ఖరీఫ్ విత్తనముల సరఫరాపై సమావేశం నిర్వహించారు. గ్రామాలకు అవసరమైన ఆర్జీఎల్ సాంబ 1121 సోనామసూరి వేరుశెనగ విత్తనములు వచ్చి ఉన్నవని ముందుగా ఆయా విత్తనాల మొలక శాతమును రైతు భరోసా కేంద్రాలలో పరిశీలించిన పిమ్మట రైతులకు సరఫరా చేయాలని ఆదేశించారు. ఇప్పటికే పచ్చి రొట్టి విత్తనాలు అన్ని కేంద్రాలలో ఉన్నాయని 60శాతం అమ్మకాలు జరిగాయని మిగిలిన 40 శాతం రైతులకు వెంటనే అందించారని మట్టి పరీక్షల నమూనాలను సేకరించి ఆయా ప్రయోగశాలలకు పట్టుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ డ్రిప్ ఇరిగేషన్ పథకము పెండల్ పథకము అందుబాటులో ఉన్నాయని ఈ స్కీం అవసరమైన వాళ్ళు ఆయా రైతు భరోసా కేంద్రాలలో ఉన్న విఏఏలతో కలిసి పేర్లు నమోదు చేసుకోవాలని స్పీయార్లు కూడా ఉద్యానవన శాఖ ద్వారా అందిస్తామని చెప్పారు. భీమిలి వ్యవసాయ కార్యాలయ టెక్నికల్ అధికారి పి.శ్రీకాంత్ హార్టి కల్చర్ అధికారి శిరీష విఏఏలు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యన్న?

### కేబినెట్లో అందుకే మొండిచేయి -సీనియర్లకు కూడా రిక్త హస్తం

అనకాపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరింది. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సవాలలో మునిగి తేలుతుంటే సీనియర్ మంత్రులు, నాయకులు మాత్రం అవాక్కయ్యారు. 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయగా వీరిలో పార్టీ సీనియర్ నాయకులు లేకపోవడం రాష్ట్రంలో చర్చనీయాంశం అయింది. మంత్రివర్గ జాబితాలో మొదటి పేరు నర్సీపట్నం ఎమ్మెల్యే, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు పేరు ఉంటుందని పార్టీ శ్రేణులు భావించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో అయితే మంత్రి అయ్యన్న ప్రమాణ స్వీకారం అంటూ హోర్డింగులు కూడా వెలిశాయి. అయితే అనూహ్యంగా మంత్రివర్గంలో ఆయన పేరు లేకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. జిల్లా వ్యాప్తంగా ఇదే చర్చ జరిగింది. వైసీపీ హయాంలో తెలుగు దేశం పార్టీ శ్రేణులపై అనేక అక్రమ కేసులు బనాయించారు. సాక్షాత్తు పార్టీ అధినేత చంద్రబాబును అరెస్టు చేసి జైలుకు పంపడంతో పార్టీ శ్రేణులలో ఆత్మస్థైర్యం పూర్తిగా దెబ్బతింది. ఈ దశలో అయ్యన్న వైసీపీ ప్రభుత్వంపై చేసిన పోరాటం ప్రత్యర్థుల ప్రశంసలను సైతం అందుకుంది. ప్రశ్నించడానికి భయపడే పరిస్థితులలో అయ్యన్న వాడి వేడి ఘాటు విమర్శలతో వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రతి జిల్లాలోనూ టీడీపీ సమావేశాలకు అయ్యన్న ప్రధాన వక్తగా మారారు. అయ్యన్న స్పీచ్ కోసం ప్రజలు ఆశక్తి గా సభలకు వచ్చేవారు. పార్టీ కష్టకాలం లో ఉన్నప్పుడు అయ్యన్న పెద్ద దిక్కుగా నిలిచారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అటువంటి అయ్యన్నకు కేబినెట్లో స్థానం లేకపోవడం అన్యాయమని కేడర్ బాహాటంగానే అసంతృప్తి వ్యక్తం చేసింది.

### రాష్ట్ర పార్టీ పగ్గాలు అయ్యన్నకు?

పార్టీ కేడర్ ఆలోచన విధానం ఇలా ఉంటే అధిష్టానం ఆలోచన మాత్రం వేరుగా ఉన్నట్లు తెలుస్తోంది. వైసీపీ ఓటమికి ప్రధాన కారణం పార్టీని నిర్లక్ష్యం చేయడమేనని ఆ పార్టీ వర్గాలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినపుడు ఇటువంటి తప్పిదమే చేసి మూల్యం చెల్లించుకుంది. ఆ తప్పు పునరావృతం కారాదని, ప్రభుత్వ పాలనతో పాటు పార్టీపై కూడా దృష్టి సారించాలని పార్టీ అధినేత భావిస్తున్నట్లు తెలిసింది. సమర్థుడైన ఒక సీనియర్ నాయకునికి పార్టీ పగ్గాలు అప్పగించాలని చంద్రబాబు యోచిస్తున్నట్లు తెలిసింది. ఇంతవరకూ పార్టీ అధ్యక్షునిగా వ్యవహరించిన అచ్చెన్నాయుడును కేబినెట్ లోకి తీసుకోవడంతో పార్టీ పగ్గాలు వేరొకరికి అప్పగించనున్నట్లు సమాచారం. ఎవరికి పార్టీ పగ్గాలు అప్పగించాలి? రాష్ట్రంలో అన్ని జిల్లాలకు చిరపరిచితుడైన అయ్యన్నకు పార్టీ పగ్గాలు అప్పగించాలని అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## వీళ్ళపై వేటు తప్పదా?

### అధికారులుగా చెలాయించిన పెత్తనానికి బ్రేక్ తప్పదా? -ఏ ఎండకా గొడుగు పట్టే అధికారులకు మంగళం తప్పదా? -అవును తప్పదనే అంటున్నారు టీడీపి వర్గాలు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

పేరుకు పెద్ద ఆఫీసర్లు. నగరానికి ఏ ముఖ్యులు వచ్చినా వీరే హడావిడి చేస్తారు. హోటల్స్లో రూంలు బుక్ చేయడం మొదలు వారికి కావాల్సినవన్నీ వీరే ఏర్పాటు చేస్తారు. చివరికి దైవ దర్శనాలు ఏర్పాటు చేయడం, ప్రసాదం.. టోల్ గేట్ ఖర్చులు, ఇచ్చే తిప్పులు కూడా వీరే ఇచ్చి వారిని పూర్తి సంతుస్టులుగా చేసి పంపుతారు. వెళుతూ వెళుతూ శాఖలోని పెద్ద ఆఫీసర్ని మెచ్చుకుని వారికి కావాల్సిన ఫైళ్ళపై నవ్వుతూ సంతకాలు చేసి వెళుతూ వారికీ అన్నీ సమకూర్చిన సదరు అధికారికి ఇచ్చే వరాల జల్లు మామూలే. ఇది గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏళ్ల తరబడి కనిపిస్తున్న దందా. చిన్న ఉద్యోగిగా ప్రస్తానం ప్రారంభించి ఉన్నతాధికారిగా ఎదిగిన సదరు అయ్యగారు ప్రస్తుతం జీవీ ఎంసీలో పెద్ద పోస్ట్లో ఉండి రెండు చేతులా పది ఫింగర్స్తోనూ సంపాదించి గట్టిగానే సెటిల్ అయ్యా రన్నది కార్పొరేషన్లో కోడై కూస్తుంది. ఈ ఆఫీసర్ మహాశయుడు ఏ రేంజ్లో అడ్డగోలుగా సంపాదించా రంటే ఇటీవల ముగిసిన ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ సంపాదించి పోటీ చేసి గెలిచాక ఉద్యోగం వదిలేసే వ్యూహం అంత. ఎన్నికల్లో పోటీ చేయడానికి తనకు టికెట్ ఇస్తే ఎదురు డబ్బులు కూడా ఇవ్వడానికి రెడీ అయిపోయాడంటే విషయం అర్థం అయిపోతుంది. ఈ విషయాన్ని మీడియా కూడా గట్టిగానే పెద్ద పెద్ద పతాక శీర్షికలతో ప్రత్యేక కథనాలు ప్రచురించాయి. ఆయన అదృష్టమో ప్రజల అదృష్టమో తెలీదు కానీ సదరు ఆ ఆఫీసర్కి ఎలక్షన్లో పోటీ చేసే టికెట్ దొరకలేదు. దీంతో ఎమ్మెల్యే అయిపోవాలనే దుగ్ధ మాత్రం తీరకుండా ఉండిపోయి, టికెట్ వచ్చి పోటీ చేసి ఓడిపిపోక పోవడంతో ఉద్యోగం మాత్రం మిగి లింది. జీవీఎంసీలో పెద్ద పోస్టులో ఉన్న ఈ ఆఫీసర్ ఇప్పుడున్న కమిషనర్నీ కూడ, వివిధ శాఖల అధి పతుల్నీ మడత పెట్టేసి కథలు నడిపించస్తుండడంతో యవ్వారం నడిచిపోతుందని జీవీఎంసీలో బాహాటం గానే చెప్పుకుంటున్నారు. ఇలాంటి వాళూ కార్పొరేషన్లో ప్రతీ డిపార్ట్మెంట్లోనూ ఉన్నారన్నది అతిశ యోక్తి కాదు..సాగినోళ్ళకి సాగినంత మహాదేవా అన్నట్లు టీడీపి కొత్త ప్రభుత్వం దృష్టి పెడితే చాల మంది 'బాగోతాలు బయటపడి, ఉద్యోగం ఊడిపోయే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయని కార్పరేషన్ ఉద్యోగు లే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అధికారులను సైతం పెత్తనం చేసే వారి డొంక కదిలి మొత్తం కూపి బయటపడి ఇంటికెళ్ళిపోతారా..? లేదా కొత్తప్రభుత్వంలోని నాయకులను, అధికారులను సైతం వాళ్ళే మడత పెట్టేస్తారా? అనేది వేచి చూడాల్సిందే అంటున్నారు. జీవీఎంసీలోనే ఉన్న కొందరు నిఖార్సైన అధికారులు.

## ఐ లవ్ కైలాసగిరి వ్యూ పాయింట్ ప్రారంభంపై కూటమి నేతలకు ఆగ్రహం

### సమాచారం ఇవ్వకుండా కలెక్టర్ ఎలా చేస్తారని ప్రసంగాలు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

ప్రజా ప్రతినిధులంతా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన సమయంలో విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున హడావిడిగా కైలాసగిరిపై 'ఐ లవ్ కైలాసగిరి' వ్యూ పాయింట్ ప్రారంభించడంపై కూటమి నేతలకు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయల ఖర్చుతో ఆధునిక హంగులతో ఏర్పాటు చేసి వ్యూ పాయింట్ను ప్రజా ప్రతినిధులతో సంబంధం లేకుండా ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నిస్తున్నారు. తెలుగుదేశం సీనియర్ నేత వెలగపూడి రామకృష్ణబాబు నియోజకవర్గం పరిధిలోకి వచ్చే కైలాసగిరిలో జరిగిన కార్యక్రమం ఆయనకు సమాచారం లేకుండా జరపడంతో వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారుప్రజా ప్రతినిధులకు తెలియకుండా అధికారులు నిర్ణయాలు తీసుకోవడం, ప్రారంభోత్సవాలు చేయడం నిబంధనలకు విరుద్ధమని కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్నీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని నేతలు చెప్పారు.

## విప్గా కొణతాల, పంచకర్ల జనసేనకు సముచిత స్థానం

అనకాపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

మంత్రి పదవి దక్కుతుందని ఆశించిన మాజీమంత్రి కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబులు నిరుత్సాహానికి గురి అయినట్లు తెలుస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాలపై పరిపూర్ణ అవగాహన ఉన్న మాజీమంత్రి కొణతాల రామకృష్ణ కు మంత్రి పదవి దక్కుతుందని అంతా భావించారు. కానీ మంత్రి పదవి దక్కకపోవడంతో కొణతాల అభిమానులు నిరుత్సాహానికి గురి అయ్యారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఆయన కీలకమైన మూడు పదవులను సమర్థవంతంగా నిర్వహించారు. అపార అనుభవం ఉన్న కొణతాల సేవలను నూతన ప్రభుత్వం వినియోగించుకుంటుందని, బీసీ కోటాలో ఆయనకు మంత్రి పదవి ఖాయమని ఆయన అభిమానులు ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. అధిష్టానం కొణతాల సేవలను అసెంబ్లీలో విప్ రూపంలో వినియోగించుకోనున్నట్లు తెలిసింది. అయితే విశాఖ ఉమ్మడి జిల్లాలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కూడా రేసులో ఉన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారట. విశేష అనుభవం ఉన్న కొణతాల రామకృష్ణ కు విప్ పదవి వరిస్తుందా? లేక పంచకర్లను ఈ పదవి వరిస్తుందా అన్ని విషయం తెలియాల్సి ఉంది. ఇద్దరూ తనకు ముఖ్యులు కనుక తుది నిర్ణయం టీడీపీ అధినేత చంద్రబాబు నిర్ణయానికి పవన్ కళ్యాణ్ వదిలేశారు. ఎవరిని ఈ పదవి వరిస్తుందో వేచి చూడాలి.

## ఘనంగా అనఘాలక్ష్మి వారాహి సహిత అమ్మవార్ల ఆలయ ద్వితీయ వార్షికోత్సవం

జగదాంబ, జూన్ 12, ప్రభాతవార్త



నీలమ్మవేపచెట్టు దరిలో గల శ్రీసాయిశ్రీమేరు టస్ట్ ఆధ్వర్యంలో అనఘా లక్ష్మి వారాహి సహిత శ్రీరాజశ్యామల అమ్మవార్ల ఆలయ ద్వితీయ వార్షికోత్సవం అత్యంత వైభవంగా మంగళధ్వని వేద మంత్రాలతో నిర్వహించారు. లోక కళ్యాణార్థం సాయిదర్బార్ ప్రాంగణం లో గల అమ్మవార్లసన్నిధిలో ఆలయ అర్చకులు శైవాగమ సాంప్రదాయంలో సాంప్రదాయరీతిలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, లక్ష పుష్పార్చన, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు, మహాలక్ష్మి హోమాన్ని ఘనంగా జరిపారు. మహిళలు విచ్చేసిన భక్తులు సామూహికంగా శ్రీలలితా సహస్రనామ పారాయణ చేసారు.అర్చకుల వేద పఠనంతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఈకార్యక్రమంలో శ్రీసాయి శ్రీమేరుట్రస్ట్ ఛైర్మన్ పివిఎస్వీజి ప్రసన్న, కార్యదర్శి పి.శ్రీనివాసశాస్త్రి, జి.రమా,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, పి.సతీష్ఎ.రామ్‌రాజ్, డాక్టర్ కె.వీభద్రం పాల్గొన్నారు. ర్షికోత స్వంలో విచ్చేసిన వారందరికి తీర్థప్రసాదాలు అందచేసారు.

## స్వర్ణ, రజిత, కాంస్య పతకాలతో సత్తాచాటిన విశాఖ అథ్లెట్ దువ్వూరి సరోజిని

జగదాంబ, జూన్ 12, ప్రభాతవార్త



భారతి మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్, ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఆఫ్ యుపి ఆధ్వర్యంలో అయోధ్యలోగల డా.భీమ్‌రావ్ అంబేద్కర్ స్పోర్ట్స్ స్టేడియంలో 'అంతర్జాతీయ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2024 పోటీలను ఇటీవల నిర్వహించారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరుపున పాల్గొన్న విశాఖ అథ్లెట్ దువ్వూరి సరోజిని తన సత్తాచాటి స్వర్ణ,రజిత, కాంస్య పతకాలతో దూసూకుపోయారు. 100 మీటర్ల పరుగుపందెంలో స్వణం, 400 మీటర్ల పరుగుపందెంలో రజితం, 5కిమి, నడక పోటీలలో కాంస్యపతకాల ను సాధించడం ఎంతో గర్వకారణమని ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ సెక్రటరీ జనరల్ మంగవరప్రసాద్, తెలంగాణ అథ్లెటిక్స అసోసియేషన్ కార్యదర్శి అమరేం ద్రరెడ్డి తమ ఆనందం వ్యక్తం చేస్తూ శుభాభినందనలు తెలిపారు. కైలాసపురం శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో అర్చక దంపతులు దువ్వూరి జోగులాంబ, రాజేశ్వరరావు కుమార్తె సరోజిని కేవలం 9 నెలల అతి తక్కువ వ్యవధిలోనే విశాఖలో జరిగిన జిల్లాస్థాయి నెల్లూరులో జరిగినరాష్ట్రస్థాయి , అలాగే ఉడిపి, ముంబైలలో జరిగిన జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2024 పోటీలో పాల్గొని తొలి ప్రయత్నంలోనే తన సత్తాచాటి స్వర్ణ, కాంస్య, రజిత పతకాలను సరోజినీ సాధించడం విశేషం.తనను ప్రోత్సహిస్తు సహకారం అందిస్తున్న జనకులం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ చింతలపాటి సత్యదేవ్, యూనివర్సల్ యూత్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు వంశీ చింతలపాటి, వాకర్స్ ఇంటర్నేషనల్ పిఆర్ఒ కమల్‌బైడ్‌లకు, తల్లిదండ్రులకు సరోజిని తన కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీలక్ష్మి వినాయకునికి అర్చనలు

జగదాంబ, జూన్ 12, ప్రభాతవార్త



జాతీయరహదారి పక్కన గల శ్రీక్ష్మీ వినాయకు ఆలయంలో స్వామివారికి ప్రీతికరమైన బుధవారం ఆలయ అర్చకులు శ్రీబాలానంద శివాచార్యస్వామి వారు విశేష ర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విచ్చేసిన వారందరికి తీర్థప్రసాదాలు అందచేసారు. ఈకార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, ఉపాధ్యాయుల సుబ్రమణ్య శర్మ, పి.వేణు గోపాల్, జగపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎత్నిక్ వేర్‌ను తీసుకువచ్చిన సోచ్

అల్లిపురం, జూన్ 12,ప్రభాతవార్త

భారతదేశపు ప్రముఖ ఈవెనింగ్ ఆకేషన్ వేర్ బ్రాండ్ అయిన సోచ్ కాకినాడలో తమ స్టోరు ను ప్రారంభించింది. కాకినాడ లో జోచ్ కు ఇది మొదటి స్టార్ కాగా రాష్ట్రంలో 11వది ఫ్యాషన్ పరంగా ముందున్న వ్యక్తులకు తమ ఆసాధారణమైన ఎత్నిక్ వస్త్ర కలెక్షన్లను అందిస్తోంది. దాదాపు 1152 చదరపు అడుగుల విస్తీర్ణంలో రామకృష్ణారావు పేటలో వున్న ఈ కొత్త స్టోర్ ఆకర్షణీయమైనషాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది ఎత్నిక్ దుస్తులలో నాణ్యత శైలి పట్ల సోచ్ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తూ అనేక రకాల చీరలు చురీదార్ సెట్‌లు , డ్రెస్‌లు కుర్తీలు, లెహంగాలు ఫ్యూజన్ వేర్‌లను ఇక్కడ అందించనున్నారు. సోచ్ అపెరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకుడు వినయ్ చట్లాని మాట్లాడుతూ కాకినాడ లో ప్రవేశించడం ద్వారా ఏపీలో మాకార్యకలాపాలను విస్తరించడం పట్ల మేము సంతోషిస్తున్నాము ఫ్యాషన్ ప్రియులకు అసమానమైన షిపింగ్ అనుభవాన్ని అందించాలనే మా నిబద్ధత ఈ కొత్త స్టోర్ నొక్కి చెబుతుంది అని అన్నారు.

## మూవ్ కూల్‌ను ఆవిష్కరించిన మూవ్

విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త

భారతదేశపు ప్రముఖ నొప్పి ఉపశయనం బ్రాండ్ మూవ్ ను విడుదల చేసింది కోల్డ్ థెరఫీ తో ప్రేరేపించబడిన గొప్ప ఆవిష్కరణ ఇది. మెంథాల్ యొక్క కూలింగ్ పవర్ తో ఈ కొత్త ఉత్పత్తి చురుకైన జీవనశైలి కారణంగా గాయాలు బెణుకులు కండరాల నొప్పి స్టేయిన్స్ కారణంగా కీళ్ళు,కండరాల నొప్పి నుంచి ఉపశమనం అందించడానికి రూపొందించబడింది. డిసెంబర్ 2021లో నిర్వహించిన రెకిట్ పెయిన్ ఇండియా డీసీజీ డిమాండ్ సర్వే ప్రకారం భారతదేశంలో 4వేలుకి పైగా రెస్పాండెంట్స్ తో సుమారు 8శాతం రెస్పాండెంట్స్ తమ నొప్పి సంఘనటలు వ్యాయామం లేదా క్రీడలకు సంబంధించిన వని చెప్పారు. ఈవిడుదల గురించి వ్యాఖ్యానిస్తూ కనికా కల్రా రీజనల్ మార్కెటింగ్ డైరెక్టర్ హెల్త్ న్యూట్రీషన్ రెకిట్ సౌత్ ఏషియా ఇలా అన్నారు. భారతదేశంలో అత్యంత నమ్మకమైన నొప్పి నిర్వహించడంలో దశాబ్దాలుగా సహాయపడుతోంది. మారుతున్న జీవనశైలులు క్రీడలు ఫిట్‌నెస్ కి సంబంధించిన గాయాలు మరింత సర్వసాధారణమయ్యాయి తక్షణమే నొప్పి నుంచి ఉపశమనంక కోసం వినూత్నమైన పరిష్కారాల కోసం వినియోగదారలు అన్వేషిస్తున్నారు. ఇది బెణుకులు కండరాల నొప్పి స్టేయిన్స్ వంటి గాయాల వలన కలిగిన కండరాలు కీళ్లనొప్పుల నుంచి వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తుందన్నారు.

## గుండె ఆరోగ్యానికి ఆహారంలో మూడు పదార్థాలు

జగదాంబ, జూన్ 12, ప్రభాతవార్త

గుండె ఆరోగ్యానికి సంబంధించి రోజువారి ఆహారంఒ తప్పనిసరిగా మూడు ఆహారపదార్థాలు చేర్చాల్సి ఉందని, న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ కన స్లెటెంట్ షీలా కృష్ణస్వామి తెలిపారు. బుధవారం నగరంలోని ఓ హోటలో జరిగిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ నేటి వేగవంతమైన ప్రపంచంలో చాలా మంది తమ గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపే ఇత్తిడి జీవితాలు గడుపుతున్నా రన్నారు. అతిగా తినడం, ధూమపానం లేదా అధిక ఆల్కహాల్ వినియోగం వంటివి ప్రమాదాన్ని మరింత పెంచుతున్నాయని, మెరుగైన గుండె ఆరోగ్యంకోసం ఒకరి ఆహారంలో చేర్చాల్సి న వాటిలో బాదం, వెల్లుల్లి, తప్పనిసిరగా తీసుకోవాలని సూచించారు. బాదంపప్పులో కాల్షియం, విటమిన్ ఇ, మెగ్నీషియం, ఫైబర్ అధికంగా ఉంటాయని, ఇవి గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుందన్నారు. అనేక అధ్యయనాలు ఈ అంశాలను బలపరిచాయని గర్తుచేసారు.

## అలరించిన ఎస్పీబి కరోకీ సంగీత విభావరి

జగదాంబ, జూన్ 12, ప్రభాతవార్త

ఎస్పిజి స్వరాభిషేకం సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పౌరగ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. ఎస్పీ బాలుకు నివాళుర్పిస్తూ నగరానికి చెందిన గాయనీ, గాయకులు అద్భుతమైన గీతాలతో అలరించారు. కార్యక్రమాన్ని సోషల్ మీడియా స్టేట్‌చైర్మన్‌సన్‌మూర్తి, కళా సంఘాల ప్రతినిధి కొణతాల రాజు, పల్లావెంకటేష్ మాస్టారు, చింతాప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్‌మూర్తి మాట్లాడుతూ కళారంగానికి పెద్దపీట వేస్తున్న కళాసంస్థల కృషి అభినందనీయమన్నారు.సంస్థ గౌరవాధ్యక్షులు ఎ.వెంకట్, అధ్యక్షులు వెంకటేష్, సలహాదారు పల్లాబాబ్జి, కార్యదర్శి లక్ష్మీస్వరూప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు పలు సినీ గీతాలను మధురంగా ఆలపించారు.ట్రాక్స్ చిరంజీవి సాంకేతిక సహకారం అందించారు. లక్ష్మీస్వరూప వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## వెల్లంకి కూటమి కార్యకర్తల సంబరాలు

ఆనందపురం, జూన్ 12, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండ లంలోని వెల్లంకిలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు బుధవారం సంబరాలు చేసుకున్నారు.టీడీపీ జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చారు గ్రామస్తులకు సచివాలయ సిబ్బందికి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అలాగే భీమిలి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన ఘంటా శ్రీనివాసరావుకు విశాఖ ఎంపీగా గెలుపొందిన శ్రీభరత్‌కు అభినందనలు తెలియజేశారు.

## కృత్రిమ మేథపై నౌకాదళానికి గీతం శిక్షణ

విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త



కృతిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వల్ల కలిగే ప్రయోజనాలపై భారత నౌకాదళం అధికారులకు గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక వర్క్‌షాప్‌ను బుధవారం నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె నాగేంద్రప్రసాద్ ముఖ్యఅతిధిగా హాజరై కృత్రిమ మేధకు పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ జి లక్ష్మీశ్వరి మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే వర్క్‌షాప్‌లో నౌకాదళ అధికారులకు కృత్రిమ మేధ ప్రాథిమిక అంశాలు మిషన్ అంశాలు మిషన్ లెర్నింగ్ న్యూరల్ నెట్‌వర్క్ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. గీతం ప్రొఫెసర్ లు కె తమ్మిరెడ్డి డాక్టర్ జె హైమా డాక్టర్ శ్రీనివాస్ చక్రవర్తి తదితరులు రీసోర్స్ పర్సన్‌లు గా వ్యవహరించారు గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు హాజరై శిక్షణ పూర్తిచేసుకున్న నౌకదళం అధికారులకు సర్టిఫికేట్‌లను అందజేశారు. నౌకాదళం అధికారులకు కృత్రిమ మేధ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వడం పట్ల గీతం అధ్యపకులను అభినందించారు.

## చంద్రన్న సురక్షితంగా ఉండాలని సింహాద్రినాథునికి 108 కొబ్బరికాయల సమర్పణ

సింహాచలం జూన్ 12 ప్రభాతవార్త



శ్రీవరాహాలక్ష్మినరసింహాస్వామివారి తొలిపావంచా వద్ద ఏపి బ్రహ్మణ ఐక్యవేదిక కన్వీనర్ వంగూరి గణేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టి బ్రహ్మణ సాధికార సమితి 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ నారా చంద్రబాబునాయుడు సుర క్షితంగా ఉండాలని కోరుకుంటూ అలాగే బ్రహ్మణులకు మేనిపెస్టో పోందుపరిచిన అంశాలని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎన్ సాయిరాం, బులుసు.సుబ్రహ్మణ్యం, పూడిపెద్ద.శర్మ, ప్రసాద్, మురళీ, భగవాన్, శేషగిరిరావు, చరణ్, గౌతమ్‌శ్వరరావు, రామకృష్ణ, ఎం.ఎల్.ఎన్.రావు. శ్రీనివాస్‌కుమార్, శ్రీనివాస్, సతీష్ తదితరలు పాల్గొన్నారు.

## ఉచిత యోగా శిక్షణ తరగతులు ప్రారంభం

ఆరిలోవ, జూన్ 12, ప్రభాతవార్త



చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో బుధవారం ఉదయం ఉచిత యోగ శిక్షణ శిబిరాన్ని ఆలయ కమిటీ చీఫ్ సెక్రటరీ ఆర్ ఆంజనేయ పాత్రో చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలించి తరగతులు ప్రారంభించారు. సంఘ సేవకుడు, యోగా గురువు బుడ్డిగ సత్యనారాయణమూర్తి పర్యవేక్షణలో జరుగు ఈ శిబిరం ఈ నెల 21 తేదీ వరకు కొనసాగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ వానపల్లి అప్పారావు తెలిపారు. ఈ శిబిరం ప్రారంభోత్సవం సందర భంగా యోగ ఆసనాలు యొక్క విశిష్టతను సత్యనారాయణ వివరించారు. యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీ ముగింపు ఉత్సవం వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. యోగా గురువులు అనంత లక్ష్మి, ఆలయ కమీటి సభ్యులు మంగరాజు, రాము పాల్గొన్నారు.

## రోడ్లపై సంచరిస్తున్న పశువుల్ని పట్టుకుంటే విధుల నుంచి తొలగిస్తారా

### తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి -వెటర్నరీ ఒప్పంద కార్మికుల ధర్నా

ఆరిలోవ, జూన్ 12, ప్రభాతవార్త



రోడ్లు పై సంచరిస్తున్న పశువులు ను పట్టుకుంటే విధుల నుండి తొలగిస్తారా అని వెటర్నరీ ఒప్పంద కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ మేరకు బుధవారం దీనదయాల్ పురంలో ఉన్న విశాఖ నగర పాలక సంస్థ వెటర్నరీ విభాగం వద్ద జివియంసి కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియర్ (సిఐటియు) ఆధ్వర్యం లో జరిగిన ధర్నాలో యూనియన్ గౌరవ అధ్యక్షులు పి. వెంకటరెడ్డి, సెక్రటరీ ఎం.వి. ప్రసాదరావు, వి. నరేంద్రకుమార్ పాల్గొని మద్దతు తెలిపారు. మంగళవారం ఎయు సమీపంలో గల రహదారిలో పశువులు తిరుగుతుండడంతో జివియంసి ఒప్పందం కార్మికులు రోడ్లపై సంచరిస్తున్న పశువులను వ్యాన్‌లో ఎక్కించికొని దీనదయాల్‌పురం వెటర్నరీ విభాగం వద్దకు తీసుకువచ్చారు. దీంతో పశు యజమాని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్‌కు ఫిర్యాధు చేశారు. దీనితో మూర్తి యాదవ్ ఎంహెచ్ఒ డాక్టర్ కిషోర్ కుమార్‌కు ఫోన్ చేసి పశువులను అక్రమంగా మీ సిబ్బంది బంధించి తీసుకు వచ్చారని వెంటనే పశువులను అప్పగించాలని, తీసుకువచ్చిన ఇద్దరు కార్మికులను విధుల నుండి తొలగించాని హుకుం జారీ చేయడంతో డాక్టర్ కిషోర్ ఇద్దరు కార్మికులు విధుల్లోకి రావద్దని ఆదేశించారు. దీంతో తోటి కార్మికులు వెటర్నరీ విభాగం వద్ద విధుల్లో హాజరు అవ్వకుండా తొలగించిన ఇద్దరు కార్మికులను వెంటనే తీసుకోవాలని లేని పక్షాన మేమందరం విధుల్లోకి హాజరవ్వమని ధర్నా చేశారు. స్పందించిన డాక్టర్ కిషోర్ ఇద్దరు కార్మికులను విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇవ్వడంతో సమస్య సర్ధుమనగంతో ధర్నాను విరమించుకున్నారు.

## సీజన్ సేల్‌ను ప్రకటించిన లైఫ్‌స్టైల్

విశాఖపట్నం,జూన్12 ప్రభాతవార్త

భారతదేశపు సుప్రసిద్ధ ఫ్యాషన్ కేంద్రంలో ఒకటిగా వెలుగొందుతున్న లైఫ్‌స్టైల్ ,అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సేల్‌ను నేడు ప్రకటించింది. జూన్7వ తేదీ నుండి ఈసేల్ ప్రారంభమైంది. లైఫ్‌స్టైల్ వద్ద కొనుగోళ్లు జరిపిన వినియోగదారులు 50శాతం వరకూ రాయితీని తాజాశైలిలో అత్యున్నత ఫ్యాషన్ బ్రాండ్ల వ్యాప్తంగా పొందవచ్చు. ప్రముఖ జాతీయ అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్‌ల నుండి తాజా ట్రెండ్‌ల యొక్క విస్తృతమైన ఎంపికతో లైఫ్ స్టైల్ యొక్క సేల్ ఫ్యాషన్ ప్రేయులకు వారి వార్డ్‌రోబ్‌లను సమున్నతం చేయడానికిగొప్ప అవకాశాన్ని అందిస్తుంది. లైఫ్‌స్టైల్ కలెక్షన్‌లో పూల ప్రింట్లు పేస్టెల్ రంగులు ఉత్తమ వసంత -వేసవి సంతోషాన్ని అందజేస్తాయి. స్టైలిష్ కలగలువులో ట్రెండింగ్ షిఫ్లీ అండ్ క్రోచెడ్ డ్రెస్‌ఉ పాతకాలపు బ్లూమ్ కోర్డ్ సెట్‌లు మహిళల కోసం స్టైలిష్ డినిమ్ ట్రెండ్‌లు విస్తృత శ్రేణిజ ప్రింటెడ్ షర్టులు, సరికొత్త లూజ్‌ఫిట్ ష్యింట్‌లు పురుషులకోసం చమత్కారమైన టీలు ఉన్నాయి. సేల్ ట్రెండ్ సెట్టర్‌లకు గొప్ప అవకాశాన్ని అందిస్తుంది.

## నర్శింగపల్లి జీడిపిక్కల ఫ్యాక్టరీలో బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం

కశింకోట,జూన్ 12 ,ప్రభాతవార్త



మండలంలోని నర్సింగపల్లి సన్ ఫుడ్ కార్పొరేషన్ జీడిపిక్కల ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధ్వర్యంలో బధవారం బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిజగా అడిషనల్ జుడి సెల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేషన్ టి విర రాఘవేంద్రరావు,డి.వేంకటరావు పాల్గొని అక్కడ పనిచేస్తున్న కార్మికులకు బాల కార్మికుల వ్యతిరేక చట్టాలపై అవగాహన కల్పించారు.ఏజిపి కోర్టు అసోసియేటెడ్ సభ్యులు డి.నూకరాజు,ప్రెసిడెంట్ బోరి శంకర్రావు,సెక్రటరీ పివి రమణ,వైస్ ప్రెసిడెంట్ ఫ్యాక్టరీ యజమాని అనిల్ కుమార్,లేబర్ ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రయోజనాల సాధనకు ఇదే సరైన సమయం...!

### పోలవరం ప్రాజెక్టు ఎంత ముఖ్యమో.. -నిర్వాసితులకు న్యాయం చెయ్యడం అంతే ముఖ్యం -సిపిఐ సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ

కూనవరం, జూన్ 12, ప్రభాతవార్త



కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో తెలుగుదేశం, జనసేన పార్టీల సహకారం ఎంతో కీలకమైనదని, ఈ సమయంలో రాష్ట్ర ప్రయోజనాలను సాధించుకోవటానికి నూతనంగా ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం కృషి చెయ్యాలని రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ అన్నారు. అల్లూరి జిల్లా కూనవరంలో ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన సీనియర్ నాయకులు ఎండి ప్రసాద్ కుటుంబ సభ్యులను ఆయన బుధవారం పరామర్శించారు. అనంతర సిపిఐ కార్యాలయంలో జరిగిన నాలుగు మండలాల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు, రాష్ట్ర రాజధాని నిర్మాణం ఈ రెండింటికి అధిక ప్రాధాన్యత ఇస్తామని చంద్రబాబు ఇప్పటికే చెపా ్ఫరని అన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎంత ముఖ్యమో నిర్వాసితులకు పునరావాసం, నష్ట పరిహారం ముం దుగా కల్పించడం కూడా అంత ముఖ్యమని ఆయన అన్నారు. కేంద్రంపై, ఒత్తిడి తీసుకువచ్చి నిర్వా సితులకు పూర్తి న్యాయం చేయాలని కూడా ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చడం, విశాఖ ఉక్కును ప్రైవేటీకరించకుండా చేయడం, రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించు కోవడం, ఐటి రంగం, పారిశ్రామిక రంగం అభివృద్ధి సాధించుకోవడం దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ఛీఫ్ మినిస్టర్‌లు పవన్ కళ్యాణ్‌లు కృషిచేయాలని హితవు పలికారు. అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని, గత ప్రభుత్వం కొనసాగించిన విధ్వంసక పాలనను దృష్టిలో పెట్టు కుని కక్ష్య సాధింపు రాజకీయాల కోసం సమయం వృధా చేయకుండా రాష్ట్రాభివృద్ధికి నూతన ప్రభుత్వం కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహనరావు, సహాయ కార్యదర్శి వాసం రాము, కూనవరం మండల నూతన కన్వీనర్ లంబు శ్రీనివాసరావు, ఎటపాక మండల కార్యదర్శి వెలిశాల నాగరాజు, సీనియర్ నాయకులు గుత్తుల సూర్యచంద్రరావు, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 'ప్రమాణస్వీకార' సంబరాలు

### పలు గ్రామాల్లో కేక్ కటింగ్‌లు,బాణసంచా కాల్పులు

కొయ్యూరు, జూన్12, ప్రభాతవార్త



రాష్ట్రనూతన ముఖ్యమంత్రిగా ఎన్‌డిఏ కూటమి తరపున నారాచంద్రబాబునాయుడు, మంత్రిగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌లు బుధవారం అమరావతి కేసరపల్లిలో ప్రమాణస్వీకారం చేసిన సంధర్భంగా అదే సమయానికి మండలంలోని పలుగ్రామాల్లో కూటమిశ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. మండలకేంద్రంలోని రాజేంద్రపాలెంలో అభిమానులు బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తంచేసారు. మంప పంచాయితీలో టిడిపినేత బి.శివరామరాజు నేతృత్వంలో జర్తారాజుబాబు, ఆగూరుసత్తిబాబు, కె.రాంబాబు, ఎస్.రామకృష్ణ, అప్పారావు, ములకలసత్తిబాబు తదితరులు కేక్‌కట్‌చేసి సందడిచేసారు. అలాగే ఆడాకుల పంచాయితీ, కిష్టారంలో కూనిశెట్టిజోగారావు, కూడాబ్రహ్మాజీ, తదితర అభిమానుల ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి, బాణాసంచా కాల్చి. అటుపై గ్రామంలో విందు ఏర్పాటుచేసుకున్నారు. మండలంలోని పలుగ్రామాల్లో అభిమానులు టీవిలకు అతుక్కుపోయి ప్రమాణస్వీకార ఆధ్యంతం ఆసక్తిగా వీక్షించారు. కాగా మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ లాలంసీతయ్య, సిబ్బంది ఆధ్వర్యంలో ప్రమాణస్వీకార కార్యక్రమ లైవ్‌టెలికాస్ట్ ఏర్పాటుచేయడంతో పలువురు వీక్షించారు. మొత్తంమీద బుధవారం మండలంలోని అన్నిగ్రామాల్లో ప్రమాణస్వీకార సందడి కనిపించింది.

## కొమ్మిక బాలికల'ఆశ్రమ'లో ప్రవేశానికి దరఖాస్తులు

### పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సంధ్య



కొయ్యూరు, జూన్12, ప్రభాతవార్త

2024-25 విద్యాసంవత్సరానికి సంభధించి మండలంలోని కొమ్మిక ప్రభుత్వ గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాల(బాలికలు)లో ప్రవేశాలకై అర్హులైన విద్యార్థులనుండి దరఖాస్తులు కోరుతున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సంధ్య బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈమేరకు పాఠశాలలో 3వతరగతిలో 40, 4వతరగతిలో 26, 5వతరగతిలో 15, 6వతరగతిలో16, 7వ తరగతిలో10, 9వ తరగతిలో02, 10వ తరగతిలో11 మొత్తంమీద పాఠశాలలో 120 సీట్లు ఖాళీగా ఉన్నట్టు హెచ్ఎం సంధ్య వివరించారు. ఆసక్తిగల విద్యార్థులు, తల్లిదండ్రులు తమ పాఠశాలలో సంప్రదించాలని, మరిన్ని వివరాలకై 8374156271 సెల్‌నెంబర్‌కు కాల్‌చేయాలని హెచ్ఎం వివరించారు.

## రెండు గ్రామాల్లో వైద్యసేవలు

రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త



బుధవారం జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో రెండు గ్రామాల్లో ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. చికిలింత, దుర్గానగర్ గ్రామాల్లో నిర్వహించిన వైద్యసేవల్లో 42 మంది రోగులకు డా.యామినిప్రియ వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో డా.యామినిప్రియ, యం.యల్.హెచ్.పి. మురళి, ఎఎన్ఎమ్ సింహాద్రి, హెల్త్‌అసిస్టెంట్ కోన్ల రాజబాబు, 104 డిఇఓ శ్రీనివాస్, ఫైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## మండలపరిషత్‌లో ప్రభుత్వ ప్రమాణ స్వీకారాన్ని చూసేందుకు స్క్రీన్ ఏర్పాటు



రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త

బుధవారం జరిగిన నూతన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుతో బాటు మంత్రులు ప్రమాణ స్వీకాక కార్యక్రమాలను అందరూ చూడటానికి మండలపరిషత్ కార్యాలయంలో ప్రత్యేకంగా స్క్రీన్ ఏర్పాటు చేయగా అందరూ వీక్షించారని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. ప్రతీ సచివాలయంలో కూడా ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈకార్యక్రమాన్ని చూడటానికి వచ్చినవారికి త్రాగునీరు, కుర్చీలను కూడా ఏర్పాటుచేసినట్లు యంపిడిఓ వెల్లడించారు.

## ప్రతీ జాబ్‌కార్డుదారునికి ఉపాధి హామీ పని కల్పించాలి : ఏపిఓ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, జూన్ 12, ప్రభాతవార్త

ప్రతీ జాబ్‌కార్డుదారునికి ఉపాధిహామీ పని కల్పించాలని రాజవొమ్మంగి ఉపాధిహామీ ఏపిఓ సురేష్ కుమార్ క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు.బుధవారం ఉపాధిహామీ కార్యాలయంలో ఫీల్డ్‌అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లుతో వారాంతపు సమావేశం జరిగింది. ప్రతీ గ్రామంలో ఉపాధిహామీపని జరుగాలన్నారు. కొత్తజాబ్‌కార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు. కనీస వేతన పనికల్పించాలని సూచించారు. ఆధార్ సీడింగ్, ఎన్‌పిసిఐ లింక్ వాటిని పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ శ్రీనివాసరావు, టిఏలు పెంటన్నదొర, సుబ్బారెడ్డి, పి.లక్ష్మమ్మ,శ్రీనివాస్‌రెడ్డి, జి.రాజబాబు, దుర్గాశ్రీను, తులసి తేజస్విని, లోవకుమారి, ఫీల్డ్‌అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## గుమ్మిడి సంధ్యారాణి అనే నేను...



సాలూరు, జూన్ 12, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన గుమ్మిడి సంధ్యారాణి బుధవారం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్‌లో చోటు దక్కడంతో గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మొదటి సారి ఇక్కడ టీడీపీ హయాంలో 1985లో బెయిన రాజయ్య గిరిజన మంత్రిగా ఉన్నారు. తరువాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మంత్రి వర్గ విస్తరణలో పీడిక రాజన్నదొరకు డిప్యూటీ సీఎం గిరిజన శాఖ మంత్రిగా బాధ్యలు చేపట్టారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంధ్యారాణికి గిరిజన సంక్షేమశాఖ కేటాయించాల్సి ఉంది. గుమ్మిడి సంధ్యారాణి ప్రమాణ స్వీకారం చేయడంతో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకొంటున్నారు. అలాగే ఈమె హయాంలో నియోజకవర్గ మరింత అభివృద్ధి చెందాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## తోటపల్లి దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యుల రాజీనామా..



గరుగుబిల్లి, జూన్ 12, ప్రభాతవార్త

మండలంలోని తోటపల్లి గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానాలు దర్మకర్తల మండలి సభ్యులు చైర్మన్, దర్మకల మండలి సభ్యుడు వారి పదవులకు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ పరాజయం చెందిన కారణంగా నైతిక బాధ్యత వహిస్తూ దేవస్థానం దర్మకర్తల మండలి చైర్మన్, దర్మకర్ల మండలి సభ్యులుగా ఉన్న అందరూ పదువులకు రాజీనామా చేశామన్నారు. సదరు రాజీనా పత్రాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.వి. సూర్యనారాయణ అందజేశామన్నారు.

## కౌన్సిల్ హాల్‌లో సీఎం ప్రమాణ స్వీకారం లైవ్ స్క్రీన్



సాలూరు, జూన్ 12, ప్రభాతవార్త

పట్టణంలో మున్సిపల్ కార్యాలయం మెడపై ఉన్న కౌన్సిల్ హాల్‌లో బుధవారం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం ప్రత్యేక ప్రసారం లైవ్ స్క్రీన్ మున్సిపల్ కమిషనర్ ప్రసన్నవాణి ఏర్పాటు చేశారు. సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారంతోపాటుగా క్యాబినెట్లో చోటు సంపాదించుకున్న మంత్రులందరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సీ ఎం ఎం పుష్పా, ఆర్పీలు అలాగే పొదుపు మహిళలు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. టీడీపీ కౌన్సిలర్లు కొణిశి వరలక్ష్మి, శైలజ, వైదేహి, మున్సిపల్ మేనేజర్ రామవాచార్య, ఆర్.ఐ శ్రీనివాసరావు పుష్మా గణపతి తదితరులు పాల్గొన్నారు.

## సంతలో మౌళిక సదుపాయాలు మెరుగుపరచాలి..

దత్తిరాజేరు, జూన్ 12, ప్రభాతవార్త



మండలంలోని పెదమానాపురం సంతలో మౌళిక సదుపాయాలను మెరుగు పరచాలని జంతు సంరక్షణ బోర్డు మెంబర్ రవీంద్రరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత పర్యవేక్షణ కమిటీ సభ్యుడు మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. సంతలో రెండు ర్యాంపులు రేకుల షెడ్, పశువులకు మంచినీటి సదుపాయం కల్పించాలని పశువులు అక్రమ రవాణా జరగకుండా పోలీసులు నిఘా పెట్టాలన్నారు. సంతకు వచ్చిన పశువులు గొర్రెలు, మేకలు అమ్మిన కొనుగోలు చేసిన రైతు వివరాలు నమోదు చేయాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంత రెన్యువల్‌ను సంత యాజమాన్యం కమిటీ సభ్యులు ఏక తీర్మానం ఆమోదించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ చంద్రమౌళి, తహశీల్దార్ సుదర్శనరావు, పశువైద్యాధికారి దినేష్‌కుమార్, పంచాయతీ అధికారి వాణిశ్రీ, కార్యదర్శి వాసంతి, సంత యజమాని విజయలక్ష్మి, కనిమెరకు తిరుపతి, రౌతు రామ, రౌతు గోవింద్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని వీక్షించిన అధికారులు

లక్కవరపుకోట, జూన్ 12, ప్రభాతవార్త

అలమరావతిలో జరిగిన నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఎల్.కోట మండల కేంద్రంలో భద్రమహంకాళి ఆలయం దగ్గర గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బారీ స్క్రీన్‌లో ఎంపిడిఓ రూపేస్ ఆధ్వర్యంలో అధికారులు ప్రజలు టీడీపీ నాయకులు కార్యకర్తలు జనసేన అభిమానులు వీక్షించారు. నేనే నారాచంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అనే మాట వినబడగానే కరతాళధ్వనులతో అభిమానులు హర్షం వ్యక్తం చేయగా పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా పవన్ అభిమానులు కూడా కరతాళ ధ్వనులతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రమాణ స్వీకారాన్ని దగ్గర నుంచి చూడాలనే తపనతో రాష్ట్రం మొత్తం నుంచి టీడీపీ జనసేన, బిజెపి నాయకులు అభిమానులు అమరావతికి పయనమయ్యారు. దీంతో సభా ప్రాంగణం ప్రజలతో కిక్కిరిసిపోయింది. ఎల్.కోట నుంచి కూడా అనేక మంది బస్సులలో సొంత వాహనాలలో ప్రమాణ స్వీకారాన్ని చూసేందుకు తరలి వెళ్ళారు. ఏదిఏమైన అత్యంత నమ్మకంతో వైసీపీ ప్రభుత్వాన్ని వద్దని అత్యంత మెజారిటీ ఇచ్చి టీడీపీ జనసేన, బిజేపీ కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారు. మరి ప్రజలకు నాయకులు ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చి ప్రజల మనన్నలు ఎంతవరకు పొందుతారో వేచి చూడాలి

## వసతి గృహాల్లో దోమల మందు స్ప్రేయింగ్ పూర్తి



పార్వతీపురం, జూన్ 12, ప్రభాతవార్త

పాఠశాలలు పున: ప్రారంభం నాటికి వసతి గృహాల్లో దోమల నివారణ మందు పిచికారి పూర్తి కావచ్చిందని జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ జగన్మోహనరావు తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ వసతి గృహాల్లో దోమల వ్యాప్తి చెందకుండా ముందుస్తు నివారణ చర్యల్లో భాగంగా జిల్లాలో ఉన్న గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ముందుస్తు స్ప్రేయింగ్ చేయించడం జరిగిందని తద్వారా పాఠశాలలు ప్రారంభం నాటికి దోమల ప్రభావం తగ్గి విద్యార్థుల్లో సీజనల్ జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్త పడవచ్చని అన్నారు. ఇప్పటికే మలేరియా ప్రభావిత గ్రామాల్లో మొదటి విడత దోమలు మందు పిచికారి కొనసాగుతుందని, 287 గ్రామాల్లో పూర్తయిందని ఇంకా 114 గ్రామాల్లో జరగనున్నందని తెలిపారు. వసతి గృహాల పరిధిలో వైద్య సిబ్బంది వద్ద అవసరమైన జ్వర నిర్ధారణ పరీక్షలు మందులు అందుబాటులో ఉంచాలని, హాస్టల్స్‌లో చేరబోయే విద్యార్థుల ఆరోగ్యంపై వైద్య సిబ్బంది దృష్టి సారించాలన్నారు.

## ఆసక్తిగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం వీక్షణ



నెల్లిమర్ల, జూన్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు మం త్రులు విజయవాడ సమీపంలో భారీ బహిరంగ వేదికపై బుధవారం నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్స వాన్ని తిలకించేందుకు అధికారులు రెండు చోట్ల ఏర్పాట్లు చేశారు. నగర పంచాయితీ ప్రజల కోసం బయిరెడ్డి సూర్యనారాయణ కళ్యాణ మండపం లోనూ, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజల కోసం జరజాపుపేటలోని మురళీకృష్ణ వెంకటేశ్వర కళ్యాణ మండపంలోనూ స్క్రీన్ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు ఆయా ప్రాంతాలకు టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో పాటు ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆసాంతం తిలకించారు. ఈ కార్యక్రమాల్లో నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజినితో పాటు నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, ఎంపీడీఓ జి.రామారావు పాల్గొన్నారు

## 13నుంచి విద్యా ప్రవేశ్ కార్యక్రమం అమలు చేయాలి...



బలిజిపేట, జూన్ 12, ప్రభాతవార్త

ఉన్నతాధికారులు ఆదేశానుసారం ప్రతి పాఠశాలలో ఒకటోతరగతి విద్యార్థులకు విద్యాప్రవేశ్ అనే కార్యక్రమాన్ని 13వ తేదీ నుంచి ప్రారంభించాలని బలిజిపేట మండల విద్యాశాఖాధికారి సామల సింహ చలం అన్నారు. పాఠశాలలు 13 తేదీ నుంచి పున : ప్రారంభం అవు తున్న సందర్భంగా ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ విద్యాప్రవేశ్ కార్యక్రమం అన్ని పాఠశాలల్లో 90 రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. వేసవి శెలవుల అనంతరం నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న దృష్ట్యా హెచ్ఎంలు పాఠశాల వాతావరణం, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని విద్యార్థులకు మంచినీరు, టాయిలెట్స్ సౌకర్యం కల్పించడం, అదేవిధంగా సీఎం పోషణ గోరుముద్ద పథకం అమలు చేసేందుకు హెచ్ఎంలు తగిన ముందుస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, షూస్, బెల్ట్ తదితర వస్తువులతో కూడిన స్టూడెంట్ కిట్స్ ఇప్పటికే ఎంఈఓ కార్యాలయాలకు చేరాయన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వాటిని ఆయా పాఠశాలలకు 13వ తేదీ నాటికి అందజేయడం జరుగుతుందన్నారు. స్టూడెంట్స్ యూనిఫాం ఇంకా రావాల్సి ఉందని, వచ్చిన వెంటనే వాటిని పాఠవాలలకు పంపిణీ చేసేందుకు చర్యలు చేపడతామని ఎంఈఓ సామల సింహాచలం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి 2, సిబ్బంది పాల్గొన్నారు.

## లక్కీ అంటే ఆయనదే...





విజయనగరం, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి

లక్కీ అంటే ఆయనదే...అదృష్టం ఆయన్ని వదల బొమ్మాళీ...అంటూ వెంట పడి మరీ అక్కున చేర్చుకుం టోంది...ఒకదాని వెంట ఒకటిగా వస్తున్న ఛాన్సలతో ఆయన రాజకీ యాల్లో జాక్ పాట్ కొట్టేశారు... నిజానికి ఆయన రాజకీయాల్లో ఆరితేరిన ఉద్ధండుడేమీ కాదు.. సీనియర్ అంతకంటే కాదు...ఒక్క ముక్కలో చెప్పాలంటే తాజా ఎన్నికల్లోనే ఆయన రాజకీయ అరంగేట్రం చేశారు...అడుగు పెడుతూనే అందరినీ సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తారు...ఏకంగా అమాత్య పదవిని సైతం కైవసం చేసుకుని రాజకీ యాల్లో కాకలు తీరిన యోధుల్ని కూడా విస్మయపర్చారు...ఇంతకీ ఆయన ఎవరో కాదు...గజపతినగరం ఎమ్మెల్యేగా గెలిచిన కొండపల్లి శ్రీనివాస్...ఇటీవల జరిగిన ఎన్నికల్లో గజపతినగరం నియోజకవర్గం కూటమి అభ్యర్థిత్వం కోసం శ్రీనివాస్ బాబాయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కేఏ నాయుడు విశ్వ ప్రయత్నం చేశారు...సర్వ శక్తులూ ఒడ్డారు...కానీ ఏ క్షణాన శ్రీనివాస్ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబుని కలిశారో గానీ అప్పటి నుంచి ఆయన దశ తిరిగి పోయింది...టీడీపీకి, వైసీపీకి జీవన్మరణ సమస్యగా మారిన ప్రస్తుత ఎన్నికల్లో అభ్యర్థిత్వం దక్కడమే గొప్ప...అలాంటిది శ్రీనివాస్ గజపతినగరం నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిత్వాన్ని దక్కించు కున్నారు...అక్కడితో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది...గజపతినగరం నియోజకవర్గంలో గెలుపు సాధ్యమేనా అనే సందేహాలను పటాపంచలు చేస్తూ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తమ్ముడు బొత్స అప్పల నరసయ్యను ఓడించి శ్రీనివాస్ అందర్నీ ఆశ్చర్యపర్చారు...ఆయన విజయ పరంపర ఈ రెంటితోనే ఆగలేదు...ఎకాఎకిన అమాత్య పదవి దక్కించుకుని రాజకీయాల్లో కాళ్ళూ చేతులూ కొంకర్లు తిరిగిపోయిన మహామహుల్నే సర్‌ప్రైజ్ చేశారు...నిజానికి జిల్లా నుంచి సీనియర్లలో ఎవరో ఒకరికి మంత్రి పదవి వస్తుందని అందరూ ఊహించారు. గత మూడు నాలుగు రోజుల నుంచి ప్రచారమైన జాబితాలో కూడా శ్రీనివాస్ పేరు ఎక్కడా వినిపించలేదు. కనిపించలేదు...కానీ కారణం ఏదైనా కావచ్చు...తెల్లారేసరికి మంత్రి పదవుల జాబితాలో శ్రీనివాస్ పేరు తళుక్కుమంది...దీంతో అందరూ ఆశ్చర్యపోయారు. లక్కీ పర్సన్‌కి లక్కీ ఛాన్స్ అంటూ కామెంట్స్ చేశారు...పోకిరీ సినిమాలో మహేష్ బాబు డైలాగ్ లాగా "ఎప్పుడొచ్చా మన్నది కాదన్నయ్యా. బుల్లెట్ దిగిందా లేదా" అనేదే ఇంపార్టెంట్ అనే చందంగా శ్రీనివాస్ మంత్ర య్యారు. అందరి చేతా ఔరా అనిపించుకున్నారు. కొండపల్లి పైడితల్లి నాయుడి మనవడు అనిపించుకున్నారు...!.

## ఒకరికి మోదం... మరొకరికి ఖేదం...!







విజయనగరం, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి

కొత్తగా కొలువు దీరిన చంద్రబాబు ప్రభుత్వంలో మంత్రి పదవులు ఆశించిన వారిలో కొంత మందికి మోదం...మరి కొంత మందికి ఖేదమయ్యింది...అమాత్య పదవులు ఆశించిన ఆశావహులను నిరాశ పర్చింది...ముఖ్యంగా కొంత మంది సీనియర్లు, వారి అనుయాయులను అసంతృప్తికి, ఆందోళనకు గురి చేసింది...ఉమ్మడి విజయనగరం జిల్లాకు సంబంధించి జెయింట్‌విల్ బొత్స సత్యనారాయణను ఓడించిన కిమిడి కళా వెంకట్రావుకు మంత్రి పదవి వస్తుందని చాలా మంది ఊహించారు..అలాగే మూడుసార్లు గెలిచిన కోళ్ళ లలిత కుమారి కూడా అమాత్య పదవి వస్తుందని ఆశపడ్డారు..కానీ ఈ ఇరువురూ సీనియర్లే అయినా క్యాబినెట్‌లో బెర్తు దక్కలేదు...అలాగే, శ్రీకాకుళం జిల్లా నుంచి కూన రవికుమార్‌తో పాటు మహిళా కోటాలో గౌతు శిరీష కూడా మంత్రివర్గ కూర్పులో తాము కూడా ఉంటామని భావించారు..కానీ ఈ ఇద్దరికి కూడా ఆ అవకాశం లభించలేదు..ప్రత్యేకించి కళింగ సామాజిక వర్గానికి చెందిన కూన రవికుమార్‌కి బెర్తు లభించకపోవడం అందర్నీ ఆశ్చర్యపర్చింది...శ్రీకాకుళం జిల్లాలో ఒకే మంత్రి పదవితో సరిపెట్టడం పట్ల జిల్లా ప్రజల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది. అలాగే హ్యాట్రిక్ సాధించిన బెందాళం అశోక్ పేరు కూడా జాబితాలో లేకపోవడం కూడా సర్‌ప్రైజే...కారణం ఏదైనా గానీ బాబు నిర్ణయం కొందరికి మోదంగానూ మరి కొందరికి ఖేదంగాను పరిణమించింది...అయితే, ప్రస్తుతానికి సదరు ఆశావహులెవ్వరూ నోరు మెదపకుండా ఇతరత్రా అవకాశాలు రాకపోతాయా అనే భావనతో ఉన్నారు...మరి భవిష్యత్తులో వీరికి ఎలాంటి అవకాశాలు కల్పిస్తారో వేచి చూడాలి...!.

## కొత్తపేటలో ఘనంగా టీడీపీ సంబరాలు



నెల్లిమర్ల, జూన్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని నెల్లిమర్ల మండలం కొత్తపేట గ్రామ పంచాయితీలో టిడిపి మండల కమిటి ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్ ఆధ్యర్యంలో బుధవారం వేడుకలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా టిడిపి, జనసేన పార్టీల కార్యకర్తలు, నాయ కులు కలిసి భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కమిటి ప్రధానకార్యదర్శి గురాన చక్రధర్‌తో పాటు మాజీ సర్పంచ్, టిడిపి నాయకురాలు గురాన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారోత్సవాన్ని పురస్కరించుకుని ఆ గ్రామ టిడిపి కమిటి అధ్యక్షుడు రెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలోని అభయాంజనేయ స్వామి గుడి వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు.

**వైసిపి నుంచి టిడిపిలోనికి చేరికలు**

కొత్తపేట గ్రామానికి చెందిన 11 వైసిపి కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు టిడిపి నాయకుడు గురాన చక్రధర్ వివరించారు. వారందరికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించినట్లు ఆయన వివరించారు.

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన కేంద్ర బృందం



బలిజిపేట, జూన్ 12, ప్రభాతవార్త

మండల కేంద్ర పరిధిలో గల పిహెచ్‌సి తనిఖీ చేసింది. బుధవారం స్థానిక పిహెచ్‌సి కేంద్రాన్ని సందర్శించి వైద్యసేవలను ప్రజలకు ఏ విధంగా అందజేస్తున్నారో వారి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిసరాల శుభ్రతను పాటించాలని వారికి హెచ్చరించారు. రోగుల వైద్య సేవలు అందుతున్నాయా లేదో రోగులను అడిగి తెలుసుకున్నారు. డిల్లీ నుంచి వచ్చినటువంటి ప్రత్యేక బృందం డాక్టర్ బాలు మెటల్, డాక్టర్ హిమాఖ కాండల్ అనే వైద్యులు సందర్శించి మందులు వైద్య సేవలు డాక్టర్ పనితీరును పరిశీలించి సంతృప్తి చెందారు. స్థానిక డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ కిరణ్, డాక్టర్ మాధురి, హెచ్ఈఓ కర్ణ నాగేంద్ర, రఘు శ్యామ్‌శంకరరావు పాల్గొన్నారు.

## మంత్రి కొండపల్లిని సత్కరించిన మక్కువ



గజపతినగరం, జూన్ 12, ప్రభాతవార్త

గజపతినగరం ఎంఎల్ఎ కొండపల్లి శ్రీనివాస్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం టిడిపి నేత, మాజీ ఎంపీపీ మక్కువ శ్రీధర్ తన అనుచరులతో కలిసి సత్కరించారు. బుధవారం కొండపల్లి శ్రీనివాస్ నివాసంలో ఆయనను కలిసి మక్కువ శ్రీదర్ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుశ్శాలువతో సత్కరించారు సుదీర్ఘ కాలం తర్వాత గజపతినగరం ఎంఎల్ఎ కి మంత్రి పదవి దక్కడం ఆనందదాయకమని అన్నారు. కొండపల్లి శ్రీనివాస్ కు మంత్రి పదవి దక్కడం వల్ల నియోజక వర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గజపతినగరంలో కూటమి శ్రేణుల సంబరాలు



గజపతినగరం, జూన్ 12, ప్రభాతవార్త

నియోజక వర్గ ఎంఎల్ఎ కొండపల్లి శ్రీనివాస్‌కు మంత్రి వర్గంలో చోటు దక్కడంతో బుధవారం గజపతి నగరంలో కూటమి శ్రేణులు సంబ రాలు జరుపుకున్నారు. ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రచారం ద్వారా వీక్షించిన కూటమి నాయకులు, కార్యకర్తలు అనంతరం గజపతినగరం, పురిటి పెంట పురవీదుల్లో డప్పు వాయిద్యాలుతో కలియ తిరుగుతూ ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఆ తర్వాత స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ కూడలి వద్ద బాణ సంచా కాల్చి కేరింతలు నడుమ సంబరాలు చేసుకున్నారు.

శ్రీకాకుళం వార్త



## కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వేళ సంబరాలు



ఇచ్ఛాపురం, జూన్ 12, ప్రభాతవార్త

ఎన్‌డిఎ కూటమి నూతన ప్రభుత్వం కొలువుదీరిన సందర్భంగా తెలుగుదేశం నాయకులు సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రిగా కింజరాపు అచ్చెన్నాయుడు ప్రమాణస్వీకారంతో పాటు కేంద్ర మంత్రిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు ప్రమాణ స్వీకారం చేసినందున ఎమ్మెల్యే బెందాళం అశోక్ 3వ సారి గెలవడంతో సంబరాలు చేశారు. బెల్లుపడ ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ ఆశి చిరంజీవులురెడ్డి, తిప్పన రమణారెడ్డి, గిన్ని చిన్నారెడ్డి, కొండ సూరి, ఆశి శ్రీధర్‌రెడ్డి, గిన్ని రాము, ఉప్పాడ రాజు, తిప్పన సునీల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. రోటరీహాల్‌లో ప్రభుత్వం అధికారికంగా ప్రమాణ స్వీకారాల లైవ్ కార్యక్రమం ఏర్పాటు చేసింది. అలాగే 23వ వార్డు తెలుగుదేశం ఇన్‌చార్జ్ సంతోష్ రథో పేదలకు భోజనాలు ఏర్పాటు చేశారు.

## కోటబొమ్మాళిని అభివృద్ధి చేయాలి



కోటబొమ్మాళి, జూన్ 12, ప్రభాతవార్త

కోటబొమ్మాళి మండలాన్ని అభివృద్ధి పథంలో నడపాలని మండల టీడీపీ శ్రేణులు కేంద్ర పౌర విమాన యానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు బుధవారం అమరావిలో కోరారు. కేంద్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత మొదటిసారి వచ్చిన రామ్మోహన్‌నాయుడుకు కోటబొమ్మాళి మండల టీడీపీ శ్రేణులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కోటబొమ్మాళి మండలాన్ని జిల్లాలో గుర్తింపు పొందిన మండలంగా తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మీ కామేశ్వరరావు, కోరాడ పెద్ద గోవింద్ పాల్గొన్నారు.

## టీడీపీ ప్రభుత్వంలో కాళింగులకు మొండి చేయి

### మంత్రి పదవి కూనకు ఇవ్వకపోవడంపై సర్వత్రా నిరసన



ఆముదాలవలస, జూన్ 12, ప్రభాతవార్త

జిల్లాలో అతిపెద్ద కళింగ సామాజిక వర్గానికి చెందిన ఈయన అన్ని సామాజిక వర్గాలకు పెద్దదిక్కు. కళింగ, యాదవ, శ్రీశయన లాంటి జిల్లాలో అత్యధిక జనాభా ఉన్న సామాజిక వర్గాలు కూన రవికుమార్‌ను తమ సామాజికవర్గం మనిషిగానే ఎప్పుడూ చూస్తాము. దీనికి కారణం 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక టీడీపీ జిల్లా పగ్గాలు చేపట్టేందుకు ముందుకొచ్చిన నాయకుడు కూన రవికుమార్. 2009లో నియోజకవర్గ టీడీపీని గాడిలో పెట్టి ఇటు బొడ్డేపల్లి, అటు తమ్మినేని కుటుంబాలకు ఎదురిడ్డి నిలిచారు. రెండుసార్లు ఆముదాలవలస నియోజకవర్గం నుంచి వైకాపా అభ్యర్థి, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను ఓడించారు. జిల్లాలో అతి పెద్ద కళింగ సామాజిక వర్గానికి రెండు దశాబ్దాలుగా టీడీపీ హయాంలో మంత్రి పదవి వరించిన సందర్భం లేదు. గతంలో కాంగ్రెస్‌పార్టీ కళింగ సామాజికవర్గానికి కేంద్ర మంత్రి, ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టింది. వైకాపా హయాంలో శాసనసభ స్పీకర్, జెడ్పీ చైర్‌పర్సన్, ఎమెమ్మెల్సీ, డిసిఎంఎస్, కార్పోరేషన్ చైర్మన్ వంటి కీలక పదవులు ఇవ్వడంతో పాటు జిల్లాలో కాళింగుల జనాభా ఎక్కువగా ఉన్న నేపథ్యంలో 2019, 2024 ఎన్నికల్లో మూడు అసెంబ్లీ టిక్కెట్లు, ఒక పార్లమెంట్ టిక్కెట్‌ను వైకాపా కేటాయించింది. ఇక టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు జెడ్పీ చైర్మన్, విప్ పదవులకు పరిమితం చేసింది. కాంగ్రెస్, వైకాపా హయాంలో ఎన్నో కీలక పదవులు కాళింగులకు దక్కినా టీడీపీ, మిత్ర కూటమి అధికారంలోకి వచ్చిన క్రమంలో రెండు దశాబ్దాలుగా తమ సామాజికవర్గానికి దక్కని రాష్ట్ర మంత్రి టీడీపీ హయాంలో ఖచ్చింతంగా వచ్చి తీరుతుందని అంతా భావించారు. ఇక రవికుమార్‌కు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ బలమైన క్యాడర్ ఉంది. అయితే పదవులు ఇచ్చే క్రమంలో కూనకు మంత్రి పదవి దక్కకపోవడంతో ఇటు కాళింగులు, తెలుగు తమ్ముళ్లు ఆందోళన చెందుతున్నారు.

## గర్భిణులకు వైద్య పరీక్షలు



సంతబొమ్మాళి, జూన్ 12, ప్రభాతవార్త

గర్భిణీలు వైద్యుల సలహాలు పాటించి సకాలంలో పరీక్షలు చేయించుకుని క్రమం తప్పకుండా మందులు వాడితే ఆరోగ్యంగా ఉంటారని నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నందిని పేర్కొన్నారు. బుధవారం నౌపడ ప్రభుత్వ ఆసుపత్రిలో జెమ్స్ ఆధ్వర్యంలో 47 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, స్కానింగ్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నందిని గర్భిణీలు పాటించవల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, తీసుకోవల్సిన పౌష్టికాహారం గర్భిణిలకు తెలిపారు. అలాగే సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెమ్స్ ఆధ్వర్యంలో 25 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నౌపడ వైద్యాధికారిణి ఓ.పరిమళ, సంతబొమ్మాళి వైద్యాధికారిణులు గైనకాలజిస్ట్ డాక్టర్ దివ్య, రేడియాలజిస్ట్ డాక్టర్ మాలతి, మేనేజర్ చిన్నా రావు, ఏరియా మేనేజర్ అప్పన్న, పిఆర్‌ఓ రమేష్‌బాబు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన శైలజ

కోటబొమ్మాళి, జూన్ 12, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు బుధవారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో అమరావతిలో గల ఆయన చాంబర్‌లో టెక్కలి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్, న్యాయవాది పూజారి శైలజ ఆమె అనుచరులతో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కోటబొమ్మాళి మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంత్రి అచ్చెన్నాయుడుకు కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజారి తారక్‌సత్యతేజ తదితరులు ఉన్నారు.

## మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన జామి

వీరఘట్టం, జూన్ 12, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నూతనంగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం గావించిన కింజ రాపు అచ్చెన్నాయుడును తెలుగుదేశం పార్టీ వీరఘట్టం పట్టణశాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ బుధవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంచి మెజార్టీతో గెలుపొందడమే కాకుండా నూతనంగా మంత్రి పదవిని అలంకరించడం మాకు ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అలాగే చీపురుపల్లి నుంచి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణపై ఘన విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కళా వెంకటరావును కూడా మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈయనతో పాటు వీరఘట్టం పట్టణ తెలుగు యువత అధ్యక్షులు పప్పల మహేష్ తదితరులు ఉన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన కొండ



ఇచ్ఛాపురం, జూన్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర కేబినేట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కొల్లు రవీంద్రను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి రెడ్డిక సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి కలిశారు. అమరావతిలో ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. బీసీల సంక్షేమానికి కృషి చేయాలని నియోజకవర్గంలో రెడ్డిక బిసి హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని బీసీలకు 50 ఏళ్లకు పింఛను అందజేయాలని, గొర్రెలు, మేకలు పెంపకం యూనిట్లు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఆయన వెంట బెల్లుపడ తెలుగుదేశం నాయకులు లోపింటి తారకేష్‌రెడ్డి ఉన్నారు.

## వీఆర్వో కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం



కొత్తూరు, జూన్ 12, ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతం గొట్టిపల్లి గ్రామానికి చెందిన వీఆర్వో గొర్లె రమేష్ గూనభద్ర గ్రామ సచివాలయ విఆర్వోగా విధులు నిర్వహించిన సంగతి తెల్సిందే. ఇటీవల ఆయన అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో మృతుడు గొర్లె రమేష్ కుటుంబ సభ్యులు ఆర్థికంగా పలు అవస్థలకు లోనవుతున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులను తెలుసుకుని మానవత్వంతో స్పందించిన తోటి సచివాలయ సిబ్బంది లక్ష రూపాయల విరాళాలను సేకరించి బుధవారం మృతుడు విఆర్వో రమేష్ కుటుంబానికి సాయమందించారు. సచివాలయం సిబ్బంది స్పందనకు మండలంలో సర్వత్రా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## హనుమంతుపురంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహం కూల్చివేత



సంతబొమ్మాళి, జూన్ 12, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం ఆర్‌హెచ్‌పురం గ్రామ పంచాయతీ పరిధిలోని హనుమంతుపురం గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు మంగళ వారం రాత్రి సమయంలో కూల్చివేశారు. ఈ విగ్రహాన్ని తొలగించి దగ్గరలో ఉన్న పొదల్లో పడవేశారు. ఈ దుశ్చర్యను వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాస్వామ్యవాదులు ఖండించారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు, ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని వైసీపీ నాయకులు అన్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని వైసీపీ నాయకులు కోరుతున్నారు. అయితే ఇది ఆకతాయిల పనా లేక మరెవరైనా చేశారా అనేది తెలియాల్సి ఉంది.

## చిన్నారులను పనిలో పెడితే కఠిన శిక్షలు




కోటబొమ్మాళి, జూన్ 12, ప్రభాతవార్త

18 సంవత్సరాల లోపు పిల్లలను పనుల్లో పెట్టరాదని అలా పెట్టిన వారిపై కఠిన శిక్షలు వేయడం జరుగుతుందని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు న్యాయవాదులు అన్నారు. బుధవారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కొత్తపేట గ్రామంలో గల షాపులు మరియు హాస్పిటల్స్‌తో పాటు ఇంటింటికి న్యాయ సేవలు కార్యక్రమంను మండల న్యాయ సేవా సంఘం, జూనియర్ సివిల్ జడ్జ్ సూచనలపై న్యాయవాదులు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు లఖినేని శ్రీనివాసులు ఆధ్వర్యంలో వివిధ దుకాణాలు, హోటల్స్‌కు వెళ్లి ఎక్కడ 18 సంవత్సరాల లోపు బాలలను పనిలో పెట్టరాదని తెలిపారు. ఎక్కడ బాలకార్మికులు లేదు అని న్యాయవాదులు తెలుసుకున్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు అందరూ బడికి వెళ్లి చదువు అభ్యసించి, వారి భవిష్యత్తుకు చక్కటి మార్గాలు వేసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు పేదరికం లేదా ఇతర కారణాల వల్ల పిల్లలను పనిలో పెట్టరాదని, బడిఈడు పిల్లలను పాఠశాలకు మాత్రమే పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు బమ్మిడి నారాయణరావు, కార్యదర్శి యు.తిరుమలరావు, వెలమల అప్పలనాయుడు, మండల న్యాయసేవ సంఘం సభ్యులు, సీనియర్ న్యాయవాది వై.లక్ష్మణరావు, పోలీస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## గ్రామగ్రామాల్లో చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవం

కంచిలి, జూన్ 12, ప్రభాతవార్త

కంచిలి మండలంలో చాలా గ్రామాల్లో కూటమి నాయకుడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమాలు ఘనంగా జరుపబడ్డాయి. గత ఐదు సంవత్సరాల నుంచి ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఈసారి అత్యధిక మెజార్టీతో గెలవడంతో ఉత్సాహంతో కార్యకర్తలు ఈ ప్రమాణ స్వీకారం ఘనంగా జరుపుకున్నారు. చాలా చోట్ల కేబుల్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కంచిలి, కత్తివరం, శ్రీరాంపురం, అంపురం గ్రామాలలో బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మాదిన రామారావు, బంగారు కురయ్య, జగదీష్ పట్నాయక్, కొర్రాయి బుడ్డు, మురళీమోహన్ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## చైర్మన్ పదవి రాజీనామా
### ఆమోదించాలంటూ డిఆర్‌ఓకు విన్నపం



కొత్తూరు, జూన్ 12, ప్రభాతవార్త

గత కొంత కాలంగా కొత్తూరు పిఎసిఎస్ చైర్మన్‌గా కొత్తూరు మండలం గులివిందలపేటకు చెందిన ప్రముఖ వైకాపా నేత చింతాడ సూర్యనారాయణ బాధ్యతలు చేపడుతున్న సంగతి పాఠకులకు తెల్సిందే. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలై అధికారాన్ని కోల్పోయిన నేపథ్యంలో చింతాడ నైతిక బాధ్యత వహిస్తూ పిఎసిఎస్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తూ తన రాజీనామాను ఆమోదించాలని టెక్కలి డిఆర్‌ఓకు కోరడమైందని స్థానిక విలేకర్లకు బుధవారం తెలిపారు.

## మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తం



జలుమూరు, జూన్ 12, ప్రభాతవార్త

జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ ఆధ్వర్యంలో చల్లవానిపేట వైఎస్సార్ కాలనీలో సబ్ యూనిట్ అధికారి వై.కె.శ్రీనివాసరావు మలేరియా మాసోత్సవాల్లో భాగంగా ప్రజలను ఉద్దేశించి మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా ప్రతి శుక్రవారం ఫ్రైడేగా పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, నీటి నిల్వలు ఖాళీ చేయించి దోమల నివారణకు కృషి చేయాలని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఏసీఎం అల్ఫా సైపర్ మిత్రిన్ ఫైవ్ పర్సెంట్ 10 లీటర్లు నీటిలో కలిపి అన్ని గృహాలకు పిచికారి చేశారు. మలేరియా వ్యాధి లక్షణాలు రోజు విడిచి రోజు జ్వరం, తలనొప్పి, ఒంటి నొప్పులు, వణుకుతూ కూడిన జ్వరం, చెమట పట్టడం జరుగుతుంది. డెంగ్యూ వ్యాధి లక్షణాలు జ్వరం తీవ్రంగా ఉండుట, కీళ్ల నొప్పులు, ఒంటిపై ఎర్రటి దద్దుర్లు రావడం జరుగుతుంది. వీటికి నివారణ చర్యలు దోమ తెరలను వాడండి దోమలను నివారించండి, వేపాకు పొగ, దోమలకు సెగ, ఆరోగ్యమే మహాభాగ్యం, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది, అందరి ఆరోగ్యం మన ఆరోగ్యం అనే నినాదాలు చేశారు.

## చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవం వీక్షించేందుకు ఏర్పాట్లు చేసిన కమిషనర్



రాజాం, జూన్ 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 4వ సారి ప్రమాణ స్వీకారం మహోత్సవం చేస్తున్న తరుణంలో తెదేపా నాయకులు, జనసేన సైన్యం, బిజెపి కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు వీక్షించేందుకు ప్రత్యక్ష కార్యక్రమం రాజాం నగర పాలక కమిషనర్ జె.రామప్పనాయుడు పట్టణంలో ఓ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసారు. ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి సుమారు 1000 మందికి పైగా డ్వాక్రా మహిళలు హాజరు కావడంతో విశేషం సంతరించుకుంది. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీఓ శ్రీనివాసరావుతో పాటు మిగతా అధికారులు వీక్షించారు.

## మంచుకొండల్లో జెండా పట్టి అభిమానాన్ని చాటుకున్న యువకుడు



కొత్తూరు, జూన్ 12, ప్రభాతవార్త

కొత్తూరు మండలం కుంటిభద్ర గ్రామానికి చెందిన జాయి అప్పలనాయుడు అనే యువకుడు హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన మోనాలి మంచుకొండల్లో తన అభిమానాన్ని చాటుకుంటూ బుధవారం తెదేపా జెండాను ఎగురవేశాడు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో తెదేపా కూటమి అఖండ విజయంతో పాటు పాతపట్నం నియోజకవర్గంలో పార్టీ భారీ విజయం సాధించిన సంగతి అందరికీ తెల్సిందే. ఈ నేపథ్యంలో పార్టీపై తనకున్న మక్కువను అభిమానాన్ని చాటుతూ వింతగా మంచుకొండల్లో తెదేపా జెండా ఎగురవేయడంతో పలువురు ఆశ్చర్యానికి గురవ్వడం విశేషం. పార్టీ పట్ల అప్పలనాయుడుకు ఉన్న అభిమానాన్ని చూసి మండలంలోని పలువురు తెదేపా నేతలు కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజున మంచుకొండల్లో అప్పలనాయుడు పార్టీ జెండా ఎగురవేయడం కార్యకర్తల్లో మరింత జోష్‌ని పెంచిందని చెప్పవచ్చు.

## పాడైన మోటార్ పంపులకు మరమ్మత్తులు



రాజాం, జూన్ 12, ప్రభాతవార్త

రాజాం పురపాలక సంఘ పరిధిలో ఉన్న అమ్మవారి కాలనీ దగ్గరలో ఉన్న పంప్ హౌస్‌లో దీర్ఘకాలంగా పాడైన మోటార్ పంపులను సరి చేస్తూ నిత్యం సరఫరా చేస్తున్న త్రాగునీటికి ఎటువంటి సమస్య లేకుండా నిర్వహణ చేస్తున్నామని స్థానిక ఏఈ వెంకట్ తెలిపారు. ఈ మేరకు బుధవారం అమ్మవారి కాలనీ, గోపాలపురం, ఆదర్శనగర్ పలు ప్రాంతాలకు అంతరాయం ఏర్పడింది. మరమ్మతులకు గురైన వాటిని సరి చేయడంతో నేటి నుంచి యధావిధిగా నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

**CHANGE OF NAME**

I, **CH. LOKNATH SWAMY, S/o Ch. Rama Swamy,** Residing at Plot No:17, Homeo Nagar, Varam Colony, Chapuram Panchayati, Balaga, Balaga Rural, Srikakulam Town & Dist. I have changed my name from **CH. LOKNATH SWAMI** (old name) to **CH. LOKNATH SWAMY** (new name), shall henceforth be known as **CH. LOKNATH SWAMY** for all practical purposes.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.